RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ సంపుటి : 23 సంచిక : 146 మంగళవారం, నవంబర్ 17, 2026 , పేజీలు - 12 వెల : 2/-

తెలంగాణలో విద్యుత్ కోతలు ఉండొద్దు..

భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు



హైదరాబాద్, నవంబరు 16:
తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రబీ సీజన్‌లో రైతులు, ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ అందించాలని, ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అక్టోబర్ 16న రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 20,018 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైందని, వరుసగా రెండో రోజు కూడా 20,003 మెగావాట్ల డిమాండ్ వచ్చినట్లు తెలిపారు. గతేడాది నవంబర్ 16న 8,522 మెగావాట్లుగా ఉన్న డిమాండ్ ఈ ఏడాది 12,802 మెగావాట్లకు పెరిగిందన్నారు. చారిత్రాత్మక స్థాయిలో డిమాండ్ పెరిగినప్పటికీ సమర్థంగా విద్యుత్ సరఫరా చేసిన అధికారులను అభినందించారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా జలవిద్యుత్ ఉత్పత్తిలో 4,000 మెగావాట్ల కొరత ఏర్పడిన నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని

మిగతా 2లో...

2014కు ముందు ఇళ్లపథకం

లబ్ధిదారులకు ఊరట

- పట్టా/పొజిషన్ సర్టిఫికేట్ల వాపస్‌కు ఆదేశాలు
- 7లక్షల మందికి చేకూరనున్న ప్రయోజనం
- దశాబ్దకాలపు నిరీక్షణకు తెరదించిన ప్రజా ప్రభుత్వం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ :- దశాబ్దాలుగా పేదలు కన్న సొంతింటి కలను సాకారం చేస్తూ వారి ఆత్మగౌరవానికి పెద్దపీట వేస్తున్న ప్రజా ప్రభుత్వం మరో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇందిరమ్మ సహా వివిధ ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాల కింద ఇళ్లు నిర్మించుకున్న పేదలకు గతంలో జారీ చేసిన పట్టాలను తిరిగి అందించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు పేదల సొంతింటిపై హక్కును మరింత భద్రం చేస్తూ వారి కుటుంబాలకు భరోసా కల్పించే దిశగా ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం లక్షలాది పేద కుటుంబాలకు ఊరటనివ్వనుందన్నారు.

గతంలో అమలు చేసిన విధానం ప్రకారం ప్రభుత్వం వద్దనే ఉన్న లబ్ధిదారుల ఇండ్ల పట్టాలు/పొజిషన్ సర్టిఫికేట్లను తిరిగి వెనక్కి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు.

ఈ నిర్ణయం ద్వారా 7 లక్షల

మిగతా 2లో...

ఇళ్ల పథకం లబ్ధిదారులకు తెలంగాణ సర్కార్ ఊరట



హైదరాబాద్, నవంబరు 16 :
2014కు ముందు ఎంపిక చేసిన ఇళ్ల పథకం లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం ఊరట కల్పించింది. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. ఇంటి పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్ల వాపస్‌కు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 7 లక్షల మంది లబ్ధిదారులకు ఈ ప్రయోజనం కలగనుందని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాల్లో ఉన్న పట్టాలను లబ్ధిదారులకు తిరిగి ఇవ్వాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకుందని

మిగతా 2లో...

మా కుటుంబంపై ఎన్నో అవాస్తవ కథనాలు అల్లారు

- అందుకే ఆత్మకథ రాశా

- కొన్ని విమర్శలు నిజాయతీగా ఉన్నాయి: సోనియా
- తరలివచ్చిన విపక్ష నేతలు, ప్రముఖులు




న్యూ ఢిల్లీ :తన కుటుంబం గురించి బయట ప్రచారంలో ఉన్న కథనాల్లో చాలా వరకు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అన్నారు. తన అత్త (ఇందిరా గాంధీ), భర్త (రాజీవ్ గాంధీ), కుమార్తె (ప్రియాంక గాంధీ వాద్రా), కుమారుడు (రాహుల్ గాంధీ) సహా తన గురించి ఎన్నో అసత్యాలు, కల్పిత కథనాలు అల్లారని వాటిని తిప్పికొట్టడానికే తాను ఆత్మకథ పుస్తకం రాయాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం చేశారు. సోమవారం రోజు తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. తన జీవిత అనుభవాలను, తన కుటుంబం గురించి తనకు తెలిసిన వాస్తవాలను ప్రజలతో పంచుకోవాలనే ఉద్దేశంతోనే ఈ పుస్తకం రాసినట్లు తెలిపారు.తన అత్త ఇందిరా గాంధీ, భర్త రాజీవ్ గాంధీ హత్యలకు

మిగతా 2లో...

అమిత్ షా పర్యటన.. విజయవాడలో

'నో ఫ్లైయింగ్ జోన్' అమలు



విజయవాడ, నవంబర్ 16:
కేంద్ర హోంశాఖామంత్రి అమిత్ షా ఈరోజు విజయవాడలో పర్యటించనున్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ కళావేదికలో జరగనున్న రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవానికి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కేంద్ర హోంమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా 'నో ఫ్లైయింగ్ జోన్'ను అమలులోకి తీసుకొచ్చారు.? సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేద్కర్ కళా వేదికతో పాటు దాని చుట్టుపక్కల ప్రాంతాలను 'నో ఫ్లైయింగ్ జోన్'గా సీపీ రాజశేఖర్ బాబు ప్రకటించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. వీఐపీల పర్యటన ముగిసే వరకు ఎటువంటి డ్రోన్లు, రిమోట్ కంట్రోల్ మైక్రో-లైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, పారాగ్లైడర్లు, హాట్ ఎయిర్ బెలూన్లు, ఇతర ఎగిరే వస్తువులను ఎగురవేయడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. పోలీసు శాఖ నుంచి ముందస్తు అనుమతి లేకుండా నిషేధిత పరిధిలో డ్రోన్లతో పాటు ఇతర ఎగిరే పరికరాలను వినియోగించ వద్దని తెలిపారు. అలా చేస్తే ఎయిర్‌క్రాఫ్ట్ యాక్ట్ నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా సదరు

మిగతా 2లో...

శుభపరిణామం

హైదరాబాద్, నవంబర్ 16:
పోలీస్, మార్షల్ బ్యాండ్ సంప్రదాయానికి శతాబ్దాల చరిత్ర ఉందని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. (సోమవారం) హకీంపేట సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో 27వ ఆల్ ఇండియా పోలీస్ బ్యాండ్ పోటీలను డీజీపీ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. పోలీస్ బ్యాండ్ బలగాలు.. క్రమశిక్షణ, ఐక్యత, ఆత్మగౌరవానికి ప్రతీకగా చెప్పుకొచ్చారు. ఈ ఏడాది పోటీల్లో తొలిసారిగా మహిళా బ్యాగ్పర్లు పాల్గొనడం అభినందనీయమన్నారు. సీఆర్పీఎఫ్, హిమాచల్ ప్రదేశ్ నుంచి మహిళా బ్యాగ్పర్ల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని తెలిపారు.పోలీస్ శాఖల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతుండటం శుభపరిణామమని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన బ్యాండ్ బృందాలకు తెలంగాణ తరఫున సాదర స్వాగతం పలికారు. హైదరాబాద్‌లోని గోల్కొండ కోట, సాలార్‌జంగ్ మ్యూజియం సందర్శించాలన్నారు. హైదరాబాద్ బిర్యానీ, హలీమ్ రుచులను ఆస్వాదించడం మర్చిపోవద్దని వివిధ



రాష్ట్రాల నుంచి వచ్చిన బ్యాండ్ బృందాలకు తెలిపారు. గతంలో నక్సలైట్లకు వ్యతిరేకంగా సీఆర్పీఎఫ్, తెలంగాణ పోలీసులు కలిసి పనిచేశారని గుర్తుచేశారు. దేశ భద్రతలో పోలీస్ బలగాల మధ్య సమన్వయం ఎంతో కీలకమని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలి



నిజామాబాద్, నవంబరు 16:
తెలంగాణ రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని, రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కరువు పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి కరువు మండలాలుగా ప్రకటించాలని, పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని

ఈ నెల 20న కోస్తాంధ్రను తాకనున్న

తీవ్ర తుపాను.



- అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు
- బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం
- ఈ సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం
- ఆర్టీజీఎస్ కేంద్రంలో అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- గోదావరి, కృష్ణా, గుంటూరు సహా పలు జిల్లాలపై ప్రభావం
- ప్రభావిత ప్రాంతాలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు

అమరావతి:ఈ నెల 20వ తేదీన కోస్తాంధ్ర తీరాన్ని తీవ్ర తుపాను తాకనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను ముప్పు పొంచి ఉన్నందున క్షేత్రస్థాయిలో అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అమరావతిలోని సచివాలయంలో ఉన్న ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రం నుంచి ఆయన అధికారులతో తాజా పరిస్థితిపై

మిగతా 2లో...

భారత్ సమ్మిట్ వేదికగా

దేశ ప్రతిష్ఠను దెబ్బతీశారు



- రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్

హైదరాబాద్: కొందరు విదేశీయులను భారత్‌కు రప్పించి, దేశ ప్రధాని, ప్రజాస్వామ్యంపై అంతర్జాతీయంగా దేశ పరువు తీయాలని చూసిన రాహుల్ గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. అటు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విదేశీయుల ప్రాంతీయ నమోదు కార్యాలయం ఫిర్యాదు చేశారు. రాహుల్ గాంధీని మళ్లీ రాజకీయంగా నిలబెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ, వారి కూటమి విదేశీయుల సహాయం కోరుతోందని ఆరోపించారు.హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన

మిగతా 2లో...

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు ప్రచారం కల్పించండి

హైదరాబాద్, నవంబర్ 16:
ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 పోటీలకు తెలం గాణ ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో రాష్ట్ర సీఎస్ సంజయ్ జాజు అధికారులతో సచివాలయంలో సమావేశమయ్యారు. గేమ్స్ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి. పలు సూచనలు తెలియజేశారు. కాగా. డిసెంబర్ 11 నుంచి 22 వరకు హైదరాబాద్‌తో



పాటు హనుమకొండ, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్,

మిగతా 2లో...

సంపాదకీయం

విమర్శించే జర్నలిస్టులపై కక్ష సాధింపులా?

- ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం ప్రజాస్వామ్య హక్కు..

విమర్శలను సహనంతో స్వీకరించాలి.. పత్రికా స్వేచ్ఛను కాపాడాలి



ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా స్వేచ్ఛకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు, అమలు చేసే విధానాలు, ప్రజలపై చూపే ప్రభావాలను విశ్లేషించి లోటుపాట్లను ఎత్తిచూపడం జర్నలిస్టుల ప్రధాన బాధ్యత. అధికారంలో ఉన్నవారు చేస్తున్న పనులను ప్రశంసించడమే కాకుండా, ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న నిర్ణయాలను ప్రశ్నించడం కూడా జర్నలిజంలో అంతర్భాగం. ప్రజల గొంతుకగా నిలవాల్సిన మీడియా వ్యవస్థ స్వతంత్రంగా పనిచేసినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుంది. అలాంటి జర్నలిస్టులపై ఆంక్షలు విధించడం, వారి విమర్శలను సహించలేకపోవడం, ప్రశ్నించే స్వరాలను అణచివేసే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం.ప్రభుత్వ విధానాలను విమర్శించే జర్నలిస్టులను శత్రువులుగా చూడటం సరైన పద్ధతి కాదు. ప్రభుత్వాలు ప్రజల ఓట్లతో అధికారంలోకి వస్తాయి. ప్రజల కోసం పనిచేయాల్సిన బాధ్యత వాటిపై ఉంటుంది. ఆ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మీడియాపై ఉంది. పాలకుల నిర్ణయాల్లో తప్పులు ఉన్నప్పుడు వాటిని ఎత్తిచూపడం, ప్రజలకు కలిగే నష్టాలను వివరించడం, అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించడం జర్నలిస్టుల వృత్తిపరమైన ధర్మం. విమర్శలు వచ్చినప్పుడు వాటికి సమాధానం చెప్పడం మానేసి విమర్శకులపైనే ఆగ్రహం వ్యక్తం చేయడం ప్రజాస్వామ్యానికి మేలు చేయదు.**విమర్శలను సహించే ప్రజాస్వామ్యమే బలమైనది**ప్రజాస్వామ్యంలో అధికార పక్షంతో పాటు ప్రతిపక్షానికి, పౌర సమాజానికి, మీడియాకు సమాన ప్రాధాన్యత ఉంటుంది. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడం సహజం. ఆ అభిప్రాయాలను వినడం, వాటిలోని వాస్తవాలను పరిశీలించడం, అవసరమైతే నిర్ణయాలను సవరించుకోవడం పాలకుల బాధ్యత. విమర్శించే వారిని రాజకీయ ప్రత్యర్థులుగా ముద్రవేయడం, వారి ఉద్దేశాలను తప్పుగా చిత్రీకరించడం వల్ల సమస్యలు పరిష్కారం కావు. పైగా ప్రజల్లో ప్రభుత్వంపై అనుమానాలు పెరుగుతాయి.ప్రభుత్వ విధానాలను విమర్శించడం అంటే దేశాన్ని విమర్శించడం కాదు. పాలకుల నిర్ణయాలను ప్రశ్నించడం అంటే దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం కాదు. ప్రభుత్వం, దేశం రెండూ వేర్వేరు అంశాలని గుర్తించాలి. దేశం పట్ల ప్రేమ, రాజ్యాంగం పట్ల గౌరవం ఉన్నవారే ప్రభుత్వ విధానాల్లోని లోపాలను ఎత్తిచూపవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేకపోతే పాలకుల నిర్ణయాలను పరిశీలించే అవకాశం ఉండదు. అందువల్ల విమర్శలను దేశ వ్యతిరేక చర్యలుగా చిత్రీకరించే ధోరణి ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరం.**భారత్ సమ్మిట్ చుట్టూ వీసాల వివాదం**హైదరాబాద్‌లో నిర్వహించిన భారత్ సమ్మిట్-2026 సందర్భంగా విదేశీ ప్రతినిధుల వీసాల వ్యవహారం వివాదానికి దారితీసింది. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమానికి వివిధ దేశాల నుంచి మేధావులు, పరిశోధకులు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులు హాజరుకావాల్సి ఉంది. అయితే ఆహ్వానాలు అందుకున్న కొందరు విదేశీ ప్రతినిధులకు వీసాలు నిరాకరించడం, మరికొందరికి ఇచ్చిన అనుమతులను రద్దు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి.శశిథరూర్ వెల్లడించిన వివరాల ప్రకారం 315 మంది వక్తల్లో 115 మంది భారత్‌కు రాలేకపోయారు. ఇంత పెద్ద సంఖ్యలో ప్రతినిధులు సదస్సుకు దూరమవడం సాధారణ పరిణామంగా తీసుకోవడానికి వీలులేదు. అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నప్పుడు ప్రతినిధుల రాకపోకలకు సంబంధించిన అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ముందస్తు సమన్వయం అవసరం. వీసాల మంజూరు, నిరాకరణ, రద్దు వంటి అంశాల్లో స్పష్టత ఉండాలి. విదేశీ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమైన తర్వాత చివరి నిమిషంలో అనుమతులు నిరాకరించబడితే నిర్వాహకులకు ఇబ్బందులు కలగడమే కాకుండా దేశ ప్రతిష్ఠపైనా ప్రభావం పడుతుంది.విదేశీయులకు వీసాలు మంజూరు చేయడం, నిరాకరించడం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశం. దేశ భద్రత, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. అయితే ఆ నిర్ణయాలు పారదర్శకంగా, సరైన కారణాలతో ఉండాలి. ఇప్పటికే అనుమతులు పొందిన వ్యక్తుల వీసాలను రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడితే అందుకు తగిన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. భద్రతాపరమైన అంశాలను బహిర్గతం చేయాల్సిన అవసరం లేకపోయినా, నిర్ణయాల వెనుక ఉన్న సాధారణ కారణాలను వెల్లడించడం ప్రజాస్వామ్య జవాబుదారీతనంలో భాగం.**ప్రశ్నించినందుకే జర్నలిస్టులపై ఆంక్షలా?**ఈ వివాదంలో నార్వేకు చెందిన జర్నలిస్టు హెలె లింగ్ స్వెండ్సన్ పేరు ప్రస్తావనకు వచ్చింది. 2026 మేలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జర్నలిస్టుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారా అని ఆమె ప్రశ్నించిన అంశం కూడా చర్చలోకి వచ్చింది. ఒక జర్నలిస్టు దేశ ప్రధానమంత్రిని ప్రశ్నించడం తప్పెలా అవుతుంది? ప్రజాస్వామ్య దేశంలో అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తులను కూడా మీడియా ప్రశ్నించగలగాలి. పాలకులు తమ నిర్ణయాలు, విధానాలు, ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానాలు చెప్పాలి. ఇదే ప్రజాస్వామ్యానికి అసలైన స్ఫూర్తి.జర్నలిస్టులు అడిగే ప్రతి ప్రశ్నకు పాలకులు అంగీకరించాల్సిన అవసరం లేదు. ప్రశ్నల్లో తప్పులు ఉంటే వాటిని సరిదిద్దవచ్చు. ఆరోపణల్లో వాస్తవాలు లేకపోతే ఆధారాలతో ఖండించవచ్చు. కానీ ప్రశ్నించిన వ్యక్తులపై ఆగ్రహం వ్యక్తం చేయడం, వారి స్వేచ్ఛను పరిమితం చేసే చర్యలకు పాల్పడటం సరైన విధానం కాదు. ప్రభుత్వ విధానాలను విమర్శించినందుకు జర్నలిస్టులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయనే అభిప్రాయం ఏర్పడితే అది అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రజాస్వామ్య ప్రతిష్ఠను దెబ్బతీస్తుంది.పత్రికా స్వేచ్ఛ అనేది జర్నలిస్టులకు మాత్రమే సంబంధించిన హక్కు కాదు. ప్రజలకు సమాచారం తెలుసుకునే హక్కుతో అది ముడిపడి ఉంటుంది. ఒక వార్తను ప్రచురించే ముందు వాస్తవాలను పరిశీలించడం, అధికారుల నుంచి వివరణ తీసుకోవడం, బాధితుల వాదనలను ప్రజల ముందుంచడం మీడియా బాధ్యత. ప్రభుత్వాల తప్పిదాలను బయటపెట్టినప్పుడు ప్రజలకు వాస్తవ పరిస్థితులు తెలుస్తాయి. అధికార యంత్రాంగంలో జవాబుదారీతనం పెరుగుతుంది. అందువల్ల స్వతంత్ర మీడియా ప్రజాస్వామ్యానికి ఒక బలమైన రక్షణ కవచంగా పనిచేస్తుంది. **రాజకీయ విమర్శలకు ప్రతిగా ఆంక్షలు పరిష్కారం కావు**ప్రస్తుతం దేశంలో రాజకీయ వాతావరణం రోజురోజుకూ వేడెక్కుతోంది. అధికార పక్షాలు, ప్రతిపక్షాల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు సాధారణమయ్యాయి.

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో విద్యుత్ కోతలు

భట్టి విక్రమార్క సూచించారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి, సరఫరా ప్రణాళికలు సిద్ధం చేయాలని, అవసరమైన విద్యు త్‌ను ముందుగానే సమకూర్చుకోవాలని ఆదేశించారు. దావూద్‌ఖాన్‌గూడ, బడంగ్‌పేటలో కొత్తగా రెండు 33/11 కేవీ సబ్‌స్టేషన్లు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. విద్యుత్ డిమాండ్‌ను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులు, ప్రజలు విద్యుత్ కోతల సమస్యను ఎదుర్కోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.

2014కు ముందు ఇళ్లపథకం

మందికి ప్రయోజనం కలుగుతుందన్నారు. దాదాపు దశాబ్దానికి పైగా లబ్ధిదారులకు సంబంధించిన వారి ఇంటి పట్టా సర్టిఫికేట్లు తిరిగి రాకపోవడంతో వారు అనేక ఇబ్బందులు పడుతున్నట్లుగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి , తనకు అనేక విజ్ఞాపనలు వచ్చిన దరిమిలా ఈ అంశంలో ప్రత్యేక దృష్టి సారించామన్నారు. రాష్ట్రంలో 22ఎ మీద సమీక్షలు జరుగుతున్న సమయం లో ఈ పట్టాలు తహసీల్దార్ ఆఫీస్ లలో భారీగా ఉన్నాయని ముఖ్యమంత్రి దృష్టికి రాగా వెంటనే పేదలకు వాటిని వాపస్ చేయాలంటూ ఆదేశించారని దానికి అనుగుణంగా జిల్లా కలెక్టర్లకు ఈ ఆదేశాలు ఇచ్చామని తెలిపారు

2014 కంటే ముందు అమలు చేసిన పథకంలో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ సబ్సిడీతోపాటు, లబ్ధిదారుల వాటా తోపాటు, బ్యాంకు రుణం ద్వారా ఆర్థిక సహాయం అందించే వారు. ఈ రుణాల కోసం లబ్ధిదారుల ఇండ్లకు చెందిన పట్టాలను ష్యూరిటీగా ఉంచుకునేవారు. రుణ వాయిదాలన్నిటిని సక్రమంగా కట్టి, మొత్తాన్ని తిరిగి చెల్లించిన వారికి పట్టాలను తిరిగి ఇచ్చేవారు. కాగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత , ప్రభుత్వం ఇందిరమ్మ పథకాన్ని నిలిపివేయడంతో ఇళ్ల పట్టాలు లబ్ధిదారులకు అందలేదన్నారు. దీంతో తనఖాలో ఉన్న పట్టాలను ఆయా లబ్ధిదారులకు తిరిగి ఇవ్వవలసి ఉందన్నారు. వివిధ కారణాలతో కొంత మంది లబ్ధిదారులకు వారి ఇండ్లకు సంబంధించిన పత్రాలను తిరిగి ఇవ్వలేదని ఈ అంశంలో ప్రత్యేక దృష్టి సారించాలని వాటిని వాపస్ చేయాలంటూ జిల్లా కలెక్టర్లను ఆదేశించామని మంత్రి పొంగులేటి తెలిపారు.

ఇళ్ల పథకం లబ్ధిదారులకు తెలంగాణ సర్కార్

పేర్కొన్నారు.22 ఏ భూముల సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ అంశం రావడంతో ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. సీఎం ఆదేశాలతో దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న పట్టాల సమస్యకు పరిష్కారం కలిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

భారత్ సమ్మిట్ వేదికగా

భారత్ సమ్మిట్ 2026 వేదికగా ఇటలీకి చెందిన వారితో భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలను బీజేపీ జాతీయ పార్టీ విభాగాల సహ సమన్వయకర్త ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. యూరోపియన్ సోషలిస్ట్ సెక్రటరీ జనరల్ జియాకోమో ఫిలిబెక్ వ్యాఖ్యలను తప్పుపట్టారు. ఢిల్లీలో విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 97 కోట్ల మంది ఓటర్లతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారత్‌కు విదేశీ ప్రతినిధులు పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ రాజకీయ లబ్ధి కోసం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా విదేశీ నేతలతో విమర్శలు చేపించిన కల్పించిన రాహుల్ గాంధీ, ఆ పార్టీ తక్షణమే దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. భారత్ సమ్మిట్‌కు హాజరైన విదేశీ ప్రతినిధుల పూర్తి వివరాలను బయటపెట్టాలని, వీసా నిబంధనల ఉల్లంఘన జరిగితే కేంద్ర అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.హైదరాబాద్: వరుస ఎన్నికల పరాజయాలతో తీవ్ర నిరాశలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీని రాజకీయంగా నిలబెట్టేందుకు, రీఎస్టాబ్లిష్ చేయడానికి విదేశీయుల సహాయం కోరుతోందని రాంచందర్ రావు ఆరోపించారు. భారత గడ్డను విదేశీయుల రాజకీయ జోక్యానికి వేదికగా మార్చే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని.. ప్రజాస్వామ్యంలో ప్రధాని మోదీని విమర్శిస్తే సహిస్తాం కానీ విదేశీయులతో భారత్ ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నిస్తే సహించేది లేదన్నారు. త్వరలో సంచలనాలంటూ సీఎం రేవంత్ సంకేతాలు.. ఫోన్ ట్యాపింగ్ నిరూపించడం సిట్‌కు సాధ్యమేనా ఇటీవల జరిగిన భారత్ సమ్మిట్‌లో రెచ్చగొట్టే రాజకీయ వ్యాఖ్యలు చేసిన విదేశీయుడు జియాకోమో ఫిలిబెక్‌పై విదేశీయుల ప్రాంతీయ నమోదు కార్యాలయం లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు

మహ బూబ్‌నగర్ ఐదు నగరాల్లో ఈ పోటీలను నిర్వహించనున్నారు. ఈ పోటీలకు సుమారు 8 వేల మంది క్రీడాకారులు, ప్రతినిధులు రానున్నట్లు సమాచారం.ఈ నేపథ్యంలో అన్నీ జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ జాజు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా.. గేమ్స్ నిర్వహణ నేపథ్యంలో అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. 'క్రీడలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా టార్చ్ ర్యాలీలు నిర్వహించాలి. విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లలో విస్తృత ప్రచారం చేయాలి. హోర్డింగులు, మస్కట్, లోగోలను ఏర్పాటు చేయడం ద్వారా ఖేలో ఇండియా గేమ్స్‌కు ప్రచారం కల్పించాలి.క్రీడాకారులకు నాణ్యమైన వసతి, ప్రత్యేక రవాణా సౌకర్యాలు కల్పించాలి. పాఠశాల విద్యార్థులు, యువతను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలి. మహమ్మద్ అజారుద్దీన్ సహా ప్రముఖ క్రీడాకారులతో విద్యార్థులకు ప్రేరణ కల్పించాలి. ఖేలో ఇండియా విజయవంతానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి' అని సీఎస్ సంజయ్ జాజు అధికారులకు సూచనలు జారీ చేశారు.

రైతులకు ఎకరాకు రూ.25

కోరారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర చరిత్రలో రైతులను పంటలు వేయవద్దని చెప్పిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని కవిత విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కరువు పరిస్థితులను ప్రస్తావించకపోవడం బాధాకరమని అన్నారు.ఇదిలా ఉండగా.. ఇంటర్ బోర్డు రద్దు అంశంపై త్వరలోనే రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు కవిత వెల్లడించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యారంగ నిపుణులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. మరోవైపు భైరవ యాత్రకు సంబంధించిన ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయని, యాత్రను విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.హరీశ్ రావు అవినీతిపై అన్ని ఆధారాలూ సీఎంకు అందజేస్తాం.మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావుప కవిత మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

ఈ నెల 20న కోస్తాంధ్రను తాకనున్న

ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.ప్రస్తుతం బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉన్న తీవ్ర వాయుగుండం క్రమంగా బలపడుతోందని, ఇవాళ సాయంత్రానికి ఇది తుపానుగా మారే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని ప్రభావంతో ఈ నెల 19, 20 తేదీల్లో కోస్తాంధ్ర తీర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపారు. గతంలో వచ్చిన అర్నబ్ తుపాను తరహాలోనే దీని తీవ్రత కూడా ఉండే అవకాశం ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

రానున్న తుపాను ప్రభావం ప్రధానంగా అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలతో పాటు పరిసర ప్రాంతాలపై ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ విభాగం అంచనా వేసింది. తుపాను కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు అంచనా వేయాలని సీఎం సూచించారు. గతంలో కేంద్ర బృందం చేసిన సిఫార్సులను పరిగణనలోకి తీసుకుని, వాటిని క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

మా కుటుంబంపై ఎన్నో అవాస్తవ కథనాలు అల్లారు

సంబంధించిన విషయాలు పుస్తకంలో రాయడం తనకు చాలా కష్టంగా అనిపించిందని సోనియా గాంధీ అన్నారు. రాజీవ్ గాంధీతో బంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయనతో తన ప్రేమ గురించి వివరించారు. తన బాల్యంలో అయినా, రాజకీయ జీవితంలో అయినా ఎప్పుడూ డైరీ రాసుకోలేదని, కానీ ఇప్పుడు పుస్తకమే రాసినట్లు తెలిపారు. పుస్తకంలోని చాలా విషయాలు తన జ్ఞాపకాల నుంచే రాశానని సోనియా గాంధీ స్పష్టం చేశారు."నా కుటుంబం, నా అత్త గారు, నా భర్త, నా కుమారుడు, నా కుమార్తె, ఇంకా నా గురించి బయట ఎన్నో విషయాలు చెబుతుంటారు. అందులో చాలా వరకు వాస్తవానికి చాలా దూరంగా ఉంటాయి. మా నిజ జీవితాలకు, ఆ కథనాలకు ఏ మాత్రం సంబంధం కూడా ఉండదు. రాజకీయాల్లో ఉన్న నా సహచరులు, మిత్రులు కూడా ఇలాంటి అనుభవాలను ఎన్నో ఎదుర్కొని ఉంటారు. బాధ కలిగించే ఎన్నో అసత్యాలను మా చుట్టూ కూడా అల్లారు. అందుకే నా భావాలను, నా కుటుంబాన్ని నేను అర్థం చేసుకున్న తీరును ప్రజల ముందుంచడానికి ఈ పుస్తకం రాయడమే సరైన మార్గమని భావించాను. నా కథను కూడా వినడానికి ప్రజలు సిద్ధంగా ఉంటారని ఆశిస్తున్నాను."– భారత మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్, జమ్మూకశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా, కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అమిత్ షా పర్యటన.. విజయవాడలో

పరికరాలను స్వాధీనం చేసుకుంటామని సీపీ రాజశేఖర్ బాబు స్పష్టం చేశారు.విజయవాడలో నేడు రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. రామోజీరావు జయంతి సందర్భంగా తొమ్మిది మందికి ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరుకానుండగా.. గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ గౌరవ అతిథులుగా పాల్గొననున్నారు. విజయవాడలోని డా.బి.ఆర్.అంబేద్కర్ కళావేదికలో సాయంత్రం 5.30 గంటలకు కార్యక్రమం మొదలుకానుంది. ఇందుకోసం అమిత్ షా పుణె నుంచి విజయవాడకు రానున్నారు.

తండ్రిపై దాడి.. న్యాయం కోసం కుమార్తెల ఆగ్రహం!

- పోలీసులు పట్టించుకోకపోవడంతో హోటల్‌కు వెళ్లి సిబ్బందిపై ఎదురుదాడి.. వారణాసిలో ఘటన కలకలం



హైదరాబాద్: ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఇద్దరు మహిళలు చేసిన హల్‌చల్ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తమ తండ్రిపై దాడి చేసిన హోటల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం జరగకపోవడంతో ఆగ్రహించిన కుమార్తెలు నేరుగా హోటల్‌కు వెళ్లి సిబ్బందిపై ఎదురుదాడికి దిగారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో స్థానికంగా కలకలం రేగింది.వివరాల్లోకి వెళితే.. వారణాసిలోని ఓ హోటల్‌లో కొద్దిరోజుల క్రితం ఇద్దరు మహిళల తండ్రిపై అక్కడి సిబ్బంది దాడికి పాల్పడినట్లు సమాచారం. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. తమ తండ్రిపై జరిగిన దాడితో ఆవేదనకు గురైన కుమార్తెలు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆశ్రయించారు. జరిగిన ఘటనను వివరించి, బాధ్యులపై కేసు నమోదు చేసి న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు.అయితే పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడంతో బాధిత కుటుంబం తీవ్ర అసంతృప్తికి గురైంది. తమ తండ్రిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు కోరినా ఫలితం లేకపోవడంతో ఇద్దరు కుమార్తెలు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. న్యాయం కోసం పోలీసుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోవడంతో చివరకు తామే నేరుగా రంగంలోకి దిగాలని నిర్ణయించుకున్నారు.ఈ క్రమంలో ఇద్దరు మహిళలు తమ తండ్రిపై దాడి జరిగిన హోటల్‌కు చేరుకున్నారు. అక్కడి సిబ్బందిని నిలదీస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వారిపై ఎదురుదాడికి దిగడంతో హోటల్ ప్రాంగణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సిబ్బందితో వాగ్వాదానికి దిగుతూ హల్‌చల్ చేశారు. ఈ పరిణామంతో అక్కడున్న వారు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. కొందరు ఈ ఘటనను తమ ఫోన్లలో చిత్రీకరించడంతో వీడియో సామాజిక మాధ్యమాల్లోకి చేరింది.**పోలీసుల తీరుపై ప్రశ్నలు**ఈ ఘటన పోలీసుల పనితీరుపై కూడా పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు పోలీసులు వెంటనే స్పందించి, ఘటనకు సంబంధించిన వాస్తవాలను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా దాడికి గురైన వ్యక్తికి న్యాయం జరిగేలా చూడటం పోలీసుల బాధ్యత. ఫిర్యాదుపై సరైన స్పందన లేకపోతే బాధితుల్లో అసహనం పెరిగి ఇలాంటి పరిణామాలకు దారితీసే అవకాశం ఉంటుంది.చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ఏ పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదు. అయితే బాధితులు పోలీసులను ఆశ్రయించినప్పటికీ న్యాయం అందలేదనే భావన కలిగితే అది ప్రజల్లో వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తుంది. అందువల్ల ఈ ఘటనలో అసలు ఏం జరిగింది? హోటల్ సిబ్బంది ఎందుకు దాడికి పాల్పడ్డారు? బాధితుల ఫిర్యాదుపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.**సోషల్ మీడియాలో వైరల్‌గా వీడియో** ఇద్దరు మహిళలు హోటల్‌కు వెళ్లి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారాయి.

వ్యాపారులకు ఇబ్బందులు కలిగించేలా పన్నుల విధింపు ఉండదు

■ మంత్రి సీతక్క హామీ





ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 16ములుగు: ములుగు జిల్లా కేంద్రంలోని వర్తక, వాణిజ్య వ్యాపార సంస్థల యజమానులు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్డబ్ల్యూఎస్ మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ములుగు మున్సిపాలిటీ పరిధిలో పన్నుల చెల్లింపులకు సంబంధించి వ్యాపారస్తుల్లో నెలకొన్న సందేహాలు, అపోహలను మంత్రి సీతక్క గారి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి సీతక్క స్పందిస్తూ, మున్సిపాలిటీ పరిధిలో పన్నుల చెల్లింపు విషయంలో వ్యాపారస్తులు ఎలాంటి అపోహలకు గురికావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. వ్యాపారులకు ఆర్థికంగా ఇబ్బందులు కలిగించేలా లేదా వారి వ్యాపార కార్యకలాపాలకు ఆటంకం కలిగించేలా ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోమని హామీ ఇచ్చారు.వ్యాపారుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని, తమ పరిధిలో ఉన్నంతవరకు పన్నుల విధింపు, చెల్లింపుల వ్యవహారంలో వ్యాపారస్తులకు సానుకూలంగా వ్యవహరిస్తామని తెలిపారు. పట్టణ అభివృద్ధితో పాటు వ్యాపారుల సంక్షేమం కూడా ముఖ్యమని, ఇరువర్గాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సమన్వయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.వ్యాపారస్తులు ఎలాంటి ఆందోళన చెందకుండా తమ వ్యాపార కార్యకలాపాలను యథావిధిగా కొనసాగించాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపాలిటీ కౌన్సిలర్లు, పట్టణంలోని వర్తక, వాణిజ్య వ్యాపార సంస్థల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎంపీ సురేశ్‌కుమార్ షెట్కార్





జహీరాబాద్, నవంబర్ 16 ప్రజాబలం ప్రతినిధి: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని జహీరాబాద్ ఎంపీ సురేశ్‌కుమార్ షెట్కార్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. జహీరాబాద్ మండలం పస్తాపూర్‌లోని ఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో జహీరాబాద్ పట్టణ, మండల పరిధిలోని లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలు, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలవడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. పింఛన్లు, రేషన్ కార్డుల ద్వారా అర్హులైన వారికి ఆర్థిక, సామాజిక భరోసా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ ,రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, ఆర్డీఓ దేవుజ, ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ యూనుస్, వైస్ చైర్మన్, ప్రభుత్వ శాఖల అధికారులు పట్టణ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గోగుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

■ జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 16 ఏటూరునాగారం :రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజకు గిట్టుబాటు ధర కల్పించి, వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు అన్నారు. మంత్రి ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు, ములుగు జిల్లా డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో ఏటూరునాగారం మండలం గోగుపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు, పీఏసీఎస్ చైర్మన్ కునూరు అశోక్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిటమట రఘు మాట్లాడుతూ రైతులు ఎంతో శ్రమించి పండించిన ధాన్యాన్ని దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి న్యాయమైన మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సన్నవడ్లు గ్రేడ్–ఏ రకానికి క్వింటాల్‌కు రూ. 2,461, దొడ్డువడ్లు గ్రేడ్–బీ రకానికి క్వింటాల్‌కు రూ. 2,441 మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, ఇతర అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులు, నిర్వాహకులకు సూచించారు. రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, రైతుల సంక్షేమం మరియు వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు కునూరు అశోక్ గౌడ్ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందని, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దేవులపల్లి విజయ్ కుమార్, ఆర్టీఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చేల వినయ్, మండల ఆత్మ కమిటీ డైరెక్టర్ దుబ్బాక రాకేష్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, శివాపురం ఉపసర్పంచ్ వంగపండ్ల సరిత, ముక్కెర లాలయ్య, వార్డు సభ్యులు ముమ్మనేని రమేష్, వావిలాల చిన్న ఎల్లయ్య, సరికొప్పుల శ్రీనివాస్, సర్వ అక్షిత్, పోలెబోయిన గోపాల్, కే. రంజిత్, తూర్పాటి కుమార్ స్వామి, మండల యువజన అధ్యక్షుడు ఠాగూర్, గద్దరాజు, మల్లారెడ్డి, ఇతర మండల నాయకులు, రైతులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆందోల్ - జోగిపేట ట్యాంక్‌బండ్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం



■ మంత్రి దామోదర్ రాజనర్సింహ

అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 16 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదివారం జోగిపేట – ఆందోల్, ట్యాంక్ బండ్‌ను పరిశీలించారు,ముందుగా ట్యాంక్ బండ్ పరిసరాల్లో కలియదిరిగి,చేపట్టాల్సిన అభివృద్ధిపనులపైఅధికరల నుంచి వివరాలు తెలుసు కున్నారుట్యాంక్ బండ్‌నుస ర్వాంగసుందరంగా తీర్చిదిద్దాలని, సందర్శకులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని,మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం బతుకమ్మ కుంట, డోబీఘాట్, హౌసింగ్ బోర్డు కాలనీ ప్రాంతాలను పరిశీలించారు,నూతనంగా, నిర్మిస్తున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించి, పనుల నాణ్యత విషయంలో రాజీ పడవద్దనిసూచించారు. ప్రతిపాదిత టూరిజం హోటల్ నిర్మాణప్రాంతాన్ని కూడా మంత్రి పరిశీలించారు,టూరిజం అభివృద్ధికి ఇది కీలకంగా మారుతుందని, పనులు త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. చివరగా నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న నర్సింగ్ కాలేజ్,భవనాన్ని పరిశీలించారు, బ్యాలెన్స్ పనులను శరవేగంగా పూర్తి చేసి,త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు.
ఈపర్యటనలో అధికారు లు,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.....

శంకరాజుపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

■ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

■ దేవులపల్లి విజయ్ కుమార్ సర్పంచ్



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 16ఏటూరు నాగారం :శ్రీమతి మంత్రి ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు, ములుగు జిల్లా డీసీసీ అధ్యక్షుల సూచనలతో ఏటూరునాగారం మండలం శంకరాజుపల్లి గ్రామపంచాయతీలో మండల పార్టీ అధ్యక్షులు ఠ శంకరాజుపల్లి సర్పంచ్ దేవులపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేసి అభినందనలు తెలిపారు
సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రేషన్ కార్డులు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అను సంధానమయ్యే ముఖ్యమైన గుర్తింపు పత్రం గా పేర్కొన్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తారని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామ అభివృద్ధికి నిరంతరం అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. మంత్రి సీతక్క నాయకత్వంలో ములుగు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో శంకరాజు పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు జాడి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి హసీనా బేగం, కారోబార్ వల్స సత్యం, మండల సహాయ కార్యదర్శి ఆత్కూరి ఎల్లయ్య, గ్రామ ఉపాధ్యక్షులు తీగల రమేష్, 9వ వార్డు సభ్యులు కొండగొర్ల నరేందర్, రొయ్యూర్ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు కావిరి మొండయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును బాధ్యతగా పరిష్కరించాలి

■ జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 16కలెక్టరేట్: సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలు 7, ఇందిరమ్మ ఇండ్లు 2, పింఛన్లు 4, ఇతర శాఖలకు సంబంధించినవి 9 కలిపి మొత్తం 22 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. పరిష్కారానికి అవకాశం ఉన్న సమస్యలపై జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుల పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు అర్జీదారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్థానికుల, పందెన్ వాగు పరిరక్షణ సమితి ఇతి బాధలను తెలుసుకున్న అధికారులు



గండిపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 16 నవంబర్ 2026:గత పక్షం రోజుల క్రితం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మణికొండ పరిధి డ్రీమ్ వ్యాలీ మొదలుకొని పందెన్ వాగు వరకూ స్టార్మ్ వాటర్ డ్రెన్ (వర్షపు నీరు) పేరుతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మొదలు పెట్టిన ఉదంతం తెలిసిందే, అప్పుడు పందెన్ వాగు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున అభ్యంతరం వ్యక్త పరిచినందుకు క్రింది స్థాయి అధికారులు పనులు ఆపడం మరియు ప్రజావాణిలో పిర్యాదు చేసి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లమని కోరగా రెండు మార్లు పిర్యాదు చేయడం, అందుకు అనుగుణంగా పనులు ఆపడం జరిగిందే కాని, ఇచ్చిన పిర్యాదులకు జవాబు ఇవ్వకుండా, సోమవారం రోజున ఉదయం మళ్లీ పనులు మొదలు పెట్టడానికి ప్రయత్నించగా – స్థానికులు, పందెన్ వాగు పరిరక్షణ సమితి సభ్యులు, సలహదారులు తదితరులు తీవ్ర నిరసన తెలిపిన దరిమిలా విచ్చేసిన స్థానిక అధికారులు డిప్యూటీ ఇంజినీర్ కార్తీక్ మరియు ఇతర సిబ్బంది పై స్థాయి అధికారులకు సమస్య తీవ్రతను తెలిపి పనులు ఆపడం జరిగినధని, పై స్థాయి అధికారులు రాజకీయ వత్తిడికి లోలింగి ప్రజా సమస్యను పరిష్కరించక, స్పందించకుండా ఉంటే ప్రజా ఆందోళన తీవ్ర తరం చేస్తామని, సంబంధిత న్యాయస్థానం వద్ద పిర్యాదు చేయడానికి సన్నాహాలు చేస్తామని సమితి ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు తెలిపారు.

మంగపేటలో బీసీ భవన నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరు

■ మంత్రి సీతక్క



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 16మంగపేట : మంగపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగపేట మండల కేంద్రంలో బీసీ భవన నిర్మాణం కోసం రూ.కోటి నిధులు మంజూరు చేసిన సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ,శిశు సంక్షేమం,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మంత్రి సీతక్క ములుగు జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తున్న ప్రజా నాయకురాలని కొనియాడారు.ముఖ్యంగా బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,అభివృద్ధి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరి గడపకు చేరేలా ముందుచూపుతో పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు.బీసీ ల ఐక్యత, ఆత్మగౌరవం,సామాజిక అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని మంగపేట మండల కేంద్రంలో బీసీ భవన నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ భవనం బీసీ సంఘాల ఐక్యతకు,సమావేశాలకు,సామాజిక చైతన్యానికి వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు బీ సీ సోదరులందరూ కుల,మత,రాజకీయ భేదాలకు అతీతంగా ఐక్యంగా ఉండి,తమ హక్కుల సాధనతో పాటు సామాజిక,ఆర్థిక,విద్యా రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

ధరణి ఇన్‌ఫ్రా డెవలపర్స్ నిర్వహణ లోపం



కత్తల్ మండలం ప్రజాబలం ప్రతినిధి 15 నవంబర్ 2026:ధరణి ఇన్‌ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, కత్తల్ మండలం, కర్కల్‌పహాడ్ గ్రామం పరిధిలో హరిత వనం పేరుతో ప్రాజెక్ట్ మొదలెట్టి ఆరు సంవత్సరాలు కాగా ఇప్పటికి విపరీతంగా పెరిగిన కలుపు మొక్కలు, దెబ్బతిన్న అంతర్గత రహదారులు, ప్రాజెక్ట్ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నిర్వహణ మరియు తుది ఎల్. పి కి సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో పెట్టిన దరిమిలా ప్లాట్లు కొన్న యజమానులు మనికొండ ప్రాంత ప్రజలు సామూహికంగా మెస్సర్స్ ధరణి ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయాన్ని సందర్శించి, సంబందిత సమస్యలు, విద్యుత్ మౌలిక సదుపాయాలు లేవని ఏకరువు పెట్టడం, హైలైట్ చేస్తూ ఒక అధికారిక వినతి పత్రాన్ని సమర్పించారు తత్ ఫలితంగా అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని యాజమాన్యం ఒప్పుకోవడం జరిగిందని భాధితలు తెలిపారు.

కూకట్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జిజ్ఞాస విద్యార్థి పరిశోధన ప్రాజెక్టుల బహుమతుల ప్రదానోత్సవం..



కూకట్పల్లి (ప్రజాబలం) నవంబర్ 16: తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిజ్ఞాస విద్యార్థి అధ్యయన ప్రాజెక్టులు 2025--26 లో భాగంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కూకట్‌పల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ డి.కరుణాసాగర్, ప్రిన్సిపాల్ సైఫాబాద్ పిజి కళాశాల, సీనియర్ ప్రొఫెసర్, భౌతికశాస్త్ర విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చందన ఎన్. అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథులుగా, ప్రొఫెసర్ బండి రాజు, ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరి డాక్టర్ కె. విజయ్ కుమార్ , ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, జిజ్ఞాస కార్యక్రమం విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, సృజనాత్మక ఆలోచన, సమస్యల పరిష్కార నైపుణ్యాలు నూతన ఆవిష్కరణలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా సమాజంలోని వాస్తవ సమస్యలను గుర్తించి, వాటికి పరిశోధనాత్మక పరిష్కారాలను కనుగొనే దిశగా కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చందన ఎన్., జిజ్ఞాస కన్వీనర్ ఎన్. శ్రావణి డి ఆర్ సి కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కె. శ్రీనివాసరావు సమన్వయంతో నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. కరుణాకర్ , డాక్టర్ లక్ష్మయ్య అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఉచిత జీవిత బీమా..

■ కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం!
■ నవంబర్ 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రారంభం–
■ ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 16ఏటూరు నాగారం : ములుగు జిల్లా ఆత్మ చైర్మన్ చిటమట రఘు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం లోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనుంది. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఉచిత జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నారు. కులం, మతం, ఆదాయంతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుంది.

● పథకం ముఖ్య వివరాలు

1. రూ.5 లక్షల ఉచిత బీమా:లి కుటుంబంలో బీమా పొందిన వ్యక్తి మరణిస్తే నామినీలకు రూ.5 లక్షల బీమా పరిహారం అందుతుంది. ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు.
2. అర్హతలు:లి తెలంగాణలో నివసించే కుటుంబాలు అర్హులు. రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలి. బీమా పొందే వ్యక్తి వయస్సు 18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉండాలి. వయస్సు నిర్ధారణకు ఆధార్‌లోని పుట్టిన తేదీని పరిగణనలోకి తీసుకుంటారు.
3. బీమా ఎవరిపేరు మీద?:లి కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఒక్కరే ఉంటే వారి పేరు మీద, ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తుంటే కుటుంబ సభ్యుల నిర్ణయం మేరకు ఒకరిని ఎంపిక చేసుకోవచ్చు.
లి4. నామినీ ఎంపిక:లి ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకోవచ్చు. బీమా మొత్తంలో ఎవరికెంత వాటా ఇవ్వాలో కూడా నమోదు చేయవచ్చు.
5. నమోదు ఎక్కడ:
నవంబర్ 19, 2026 నుంచి గ్రామాలు, పట్టణ వార్డుల్లో ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించనున్నారు. నవంబర్ 17, 18 తేదీల్లో దండోరా ద్వారా శిబిరాల వివరాలు తెలియజేస్తారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు.
6. అవసరమైన పత్రాలు:
– బీమా పొందే వ్యక్తి, నామినీల ఆధార్ కార్డులు.
– రేషన్ కార్డు లేదా స్మార్ట్ ఎఫ్‌ఎస్‌సీ కార్డు.
– ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్.
– కుటుంబ సభ్యుల వివరాలు.
7. నమోదు సమయంలో జాగ్రత్త:లి పేర్లు, వయస్సు, నామినీ వివరాలు, వాటాల శాతాన్ని సరిచూసుకున్న తర్వాతే సంతకం లేదా వేలిముద్ర వేయాలి.
8. బీమా క్లెయిమ్:లి బీమా పొందిన వ్యక్తి మరణించినప్పుడు సంబంధిత అధికారుల ద్వారా క్లెయిమ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. మరణ ధ్రువీకరణ పత్రం, నమోదు రసీదు, నామినీ ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు అవసరం.

● ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి

ఈ పథకానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. నమోదు పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దు. అధికారిక నమోదు శిబిరాల్లో మాత్రమే వివరాలు నమోదు చేసుకోవాలి.
లిప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా.. ప్రతి ఇంటికి జీవిత బీమా.. ఇదే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యం!లి

పిల్లల మాటకు విలువ ఇద్దాం.. వారి అభిప్రాయాలను గౌరవిద్దాం

■ నా రోజు.. నా హక్కులు.. నా భవిష్యత్
■ బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదికగా పిల్లల ప్రజావాణి
■ జిల్లావ్యాప్తంగా పిల్లల ప్రజావాణి కి 32 దరఖాస్తులు
■ జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 16కలెక్టరేట్ :సోమవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో బాలల దినోత్సవం, బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూనిసెఫ్ భాగస్వామ్యంతో “నా రోజు.. నా హక్కులు.. నా భవిష్యత్” అనే నినాదంతో నిర్వహించిన పిల్లల ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులను ఆహ్వానించి, ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే విధానాన్ని ప్రత్యక్షంగా చూపించారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారు చదువుతున్న పాఠశాలల్లో, నివసిస్తున్న ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభిప్రాయాలను శ్రద్ధగా విని, వారు సమర్పించిన వినతిపత్రాలను పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా, మండల స్థాయిల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ, సమస్యల పరిష్కార విధానం, వివిధ శాఖల అధికారులు నిర్వర్తించే బాధ్యతలను విద్యార్థులకు స్వయంగా వివరించారు.ములుగు జిల్లాలో మొత్తం 10 మండలాలు ఉన్నాయని, మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీఓతో పాటు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారని తెలిపారు. మండల స్థాయిలో పరిష్కరించగల సమస్యలకు సంబంధిత అధికారులు అక్కడే పరిష్కారం చూపుతారని వివరించారు.జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. నిబంధనల ప్రకారం అర్హత కలిగిన దరఖాస్తులకు వీలైనంత మేరకు అక్కడికక్కడే పరిష్కారం చూపుతారని పేర్కొన్నారు. మండల, జిల్లా స్థాయిలో పరిష్కారం కాని సమస్యల్లో రాష్ట్ర ప్రభుత్వ అనుమతి అవసరమైన అంశాలను రాష్ట్ర స్థాయికి పంపించి, అనుమతులు పొందిన అనంతరం పరిష్కార చర్యలు చేపడతామని వివరించారు.ప్రజలు తమ సమస్యలపై మండల లేదా జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై దరఖాస్తులు సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పాఠశాలలకు సంబంధించి లేదా వారు నివసించే ప్రాంతాల్లో ఏవైనా సమస్యలు ఉంటే ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఆయా సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారుల బృందం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని తెలిపారు.పిల్లల ప్రజావాణిలో విద్యార్థులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, జిల్లా స్థాయిలో పరిష్కరించగల సమస్యలపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు.పిల్లలు ఎలాంటి భయం, సంకోచం లేకుండా తమ సమస్యలను స్వేచ్ఛగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు స్నేహపూర్వక వాతావరణంలో ప్రత్యేక డెస్క్‌ను ఏర్పాటు చేసి పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలల హక్కులపై అవగాహన పెంపొందించడం, పిల్లల మాటకు విలువ ఇవ్వడం, వారి అభిప్రాయాలను గౌరవించడంతో పాటు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. జిల్లావ్యాప్తంగా నిర్వహించిన పిల్లల ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 32 దరఖాస్తులు అందాయి. జిల్లాలోని 10 మండలాల్లో నిర్వహించిన పిల్లల ప్రజావాణిలో 22 దరఖాస్తులు, జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక పిల్లల ప్రజావాణిలో 10 దరఖాస్తులు అందాయి.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు, జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత, డీఎస్పీ కిషోర్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ ఏ. రమాదేవి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు,
విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

ఒకవైపు న్యూజిలాండ్‌తో టెస్ట్‌లు.. మరోవైపు పాక్‌తో పోరు.



భారత క్రికెట్ అభిమానులకు ఈ వారం ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉండనుంది. న్యూజిలాండ్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్ ప్రారంభం కానుండగా, మరోవైపు రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌లో భారత్–పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది. ఈ పోటీల్లో శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, జస్ప్రీత్ బుమ్రా వంటి సీనియర్లు టెస్ట్‌ల్లో ఆడనున్నారు. వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, రింకూ సింగ్ వంటి యువ ఆటగాళ్లు భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌లో కనిపించనున్నారు. అయితే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మాత్రం ఈ వారం జరిగే మ్యాచ్‌ల్లో ఆడటం లేదు.

రోహిత్, కోహ్లీ మళ్లీ ప్పుడు ఆడతారు?

న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ ముగిసిన తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి విశ్రాంతి లభించనుంది. ఈ ఇద్దరూ ఇప్పటికే టెస్ట్‌లు, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. దీంతో ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే ఆడుతున్నారు. భారత్ తదుపరి డిసెంబర్‌లో శ్రీలంకతో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ డిసెంబర్ 13న విశాఖపట్నంలో ప్రారంభం కానుంది. ఆ తర్వాత బెంగళూరు, అహ్మదాబాద్‌లో మిగతా రెండు మ్యాచ్‌లు జరుగుతాయి. దీంతో రోహిత్, కోహ్లీ మళ్లీ మైదానంలో కనిపించే అవకాశం డిసెంబర్‌లోనే ఉంది.నవంబర్ 19 నుంచి న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌భారత్, న్యూజిలాండ్ మధ్య రెండు టెస్ట్‌ల సిరీస్ నవంబర్ 19న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ వెల్లింగ్టన్‌లో జరగనుంది. రెండో టెస్ట్ నవంబర్ 27 నుంచి క్రైస్ట్‌చర్చ్‌లో మొదలవుతుంది. ఈ సిరీస్ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు కీలకం. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో భారత్ నాలుగో స్థానంలో ఉండగా, న్యూజిలాండ్ రెండో స్థానంలో ఉంది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో భారత జట్టు ఈ సిరీస్‌లో మంచి ఫలితాలు సాధించాలని చూస్తోంది. రిషభ్ పంత్ ఫిట్‌నెస్ సాధించి జట్టుతో చేరగా, కుల్దీప్ యాదవ్ స్థానంలో గుర్నూర్ బ్రార్‌కు అవకాశం కల్పించారు.వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మకు కీలక టోర్నీరైజింగ్ స్టార్స్ ఆసియా కప్ నవంబర్ 19 నుంచి 29 వరకు ఖతార్‌లోని దోహాలో జరగనుంది. ఈ టోర్నీ కోసం ఎంపిక చేసిన జట్టుకు తిలక్ వర్మ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, రింకూ సింగ్, ప్రభ్‌సిమ్రన్ సింగ్, హర్షిత్ రాణా వంటి ఆటగాళ్లు జట్టులో ఉన్నారు. రాజత్ పాటిదార్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఈ టోర్నీలో భారత్ గ్రూప్–బిలో ఉంది. నేపాల్, పాకిస్థాన్–ఏ, యూఏఈ జట్లు కూడా ఇదే గ్రూపులో ఉన్నాయి.

సామాన్యులకు పిడుగులాంటి వార్త.. కొండెక్కిన కోడిగుడ్ల ధరలు.. వామ్మో.. మరీ ఇంతలా..



తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే బియ్యం, వంటనూనె, షుగర్, కూరగాయల లాంటి నిత్యావసర సరుకుల ధరలు పెరగ్గా.. ఇప్పుడు సామాన్యుడికి ఎప్పుడూ అందుబాటులో ఉండే కోడిగుడ్డు ధరలు కూడా అమాంతం పెరుగదలను నమోదు చేస్తున్నాయి. రోజురోజుకు గుడ్ల ధరలు పెరుగుతున్నాయి. దాదాపు మూడు నెలల పాటు నిలకడగా ఉన్న గుడ్ల ధరలు.. గత కొద్ది రోజులుగా క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. హోల్ సేల్ మార్కెట్‌లో డజను గుడ్ల ధర గతంలో రూ.80 ఉండగా, నాలుగు ఐదు రోజుల క్రితం రూ.90కి చేరింది. ప్రస్తుతం రిటైల్ మార్కెట్లో రూ.96కి చేరుకుంది. స్వల్ప వ్యవధిలోనే డజన్‌పై ఏకంగా రూ.16 మేర ధర పెరగడంతో సామాన్యులపై ధరల భారం పడుతోంది. రాబోయే రోజుల్లో డజన్ గుడ్ల ధరలు సెంచరీని కొట్టే అవకాశముంది. ఎల్‌నినో ప్రభావం వల్ల దాణా ఖర్చులు, మొక్కజోన్న ధరలు పెరగడంతో పౌల్ట్రీ వ్యాపారులకు ఖర్చు పెరుగుతుంది. ఇది నేరుగా వినియోగదారులపై ప్రభావతం చూపిస్తున్నాయి. హోల్సేల్ ధరలకు అనుగుణంగా రీటైల్ మార్కెట్‌లోనూ ధరలు ఒక్కసారిగా గత కొద్దిరోజులుగా పుంజుకుంటున్నాయి.భారీగా పెరిగిన గ్రుడ్ల ధరలు..గతంలో చిల్లర దుకాణాల్లో ఆరు నుంచి ఏడు రూపాయల మధ్య పలికిన ఒక్కో కోడిగుడ్డు ధర.. ప్రస్తుతం రూ.8 నుంచి రూ.9 వరకు పలుకుతోంది. ఆగస్టు మొదటి వారంలో తగ్గిన గుడ్ల ధర డజను రూ.80 వద్దే వారం క్రితం వరకు స్థిరంగా కొనసాగింది. అయితే గత కొద్ది రోజులుగా డిమాండ్‌కు తగిన సరఫరా లేకపోవడం వంటి మార్కెట్ పరిస్థితుల నేపథ్యంలో ధరలు ఊహించని విధంగా పెరిగాయి. నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ సూచించిన హోల్సేల్ ధరల ప్రకారం.. నవంబర్ 13 నాటికి హైదరాబాద్‌లో 100 గుడ్ల ధర రూ.640గా ఉండగా.. విశాఖపట్నంలో రూ.625 వద్ద కొనసాగాయి. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరల భారంతో సతమతమవుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రధాన పోషకాహార వనరులుగా ఉండే కోడిగుడ్ల ధరలు కూడా పెరగడం షాక్ ఇస్తోంది. కార్తీక మాసం రావడంతో చాలామంది నాన్ వెజ్‌కు దూరంగా ఉంటారు. ఇలాంటి సమయంలో పెద్దగా డిమాండ్ లేకున్నా గుడ్ల రేట్లు పెరగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.ప్రస్తుతం ధరలు ఎలా ఉన్నాయంటే..?హైదరాబాద్‌లో 12 గుడ్ల రిటైల్ ధర రూ.86గా కొనసాగుతోంది. విజయవాడలో రూ.80గా ఉంది. రాబోయే రోజుల్లో ధరలు మరింత పెరిగే ఛాన్సులు ఉన్నట్లు పౌల్ట్రీ వ్యాపారులు చెబుతున్నారు. ఎల్‌నినో ప్రభావం, ఉత్పత్తి తగ్గిపోవడం వల్ల డిమాండ్ పెరగడం దీనికి కారణంగా చెబుతున్నారు.

మరోసారి భారత్‌లో ప్రపంచ క్రికెట్ సందడి.. మెగా టోర్నీల తేదీలు ఖరారు



భారత క్రికెట్ అభిమానులకు ఐసీసీ తీపి కబురు చెప్పింది. 2029లో జరిగే పురుషుల ఛాంపియన్స్ ట్రోఫీకి భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. అక్టోబర్ 9 నుంచి 28 వరకు ఈ టోర్నీ జరగనుంది. ఐసీసీ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని స్పష్టం చేసింది. భారత్‌లో చివరిసారిగా 2006లో ఛాంపియన్స్ ట్రోఫీ జరిగింది. ఇప్పుడు 23 ఏళ్ల తర్వాత మరోసారి ఈ మెగా టోర్నీకి ఆతిథ్యం ఇవ్వనుంది. ప్రస్తుతం ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా కూడా భారత్‌నే ఉంది.

2031 వన్డే ప్రపంచకప్‌కు బంగ్లాదేశ్‌తో కలిసి

2031లో జరిగే వన్డే ప్రపంచకప్‌ను భారత్, బంగ్లాదేశ్ సంయుక్తంగా నిర్వహించనున్నాయి. అక్టోబర్ 9 నుంచి నవంబర్ 23 వరకు ఈ టోర్నీ జరగనుంది. 2027లో దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికలుగా జరిగే ప్రపంచకప్ తర్వాత.. వన్డే క్రికెట్‌లో అతిపెద్ద టోర్నీ మళ్లీ ఉపఖండానికి రానుంది. 2023లో భారత్‌లోనే వన్డే ప్రపంచకప్ జరిగిన సంగతి తెలిసిందే. ఇప్పుడు 2031లో మరోసారి భారత్‌లో ప్రపంచకప్ మ్యాచ్‌లు చూసే అవకాశం అభిమానులకు దక్కనుంది.

2035 వరకు ఐసీసీ టోర్నీల షెడ్యూల్ ఇదే

పురుషుల ప్రధాన ఐసీసీ టోర్నీల నిర్వహణ తేదీలను 2035 వరకు ఐసీసీ ఖరారు చేసింది. 2028 టీ20 ప్రపంచకప్‌ను ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సంయుక్తంగా నిర్వహించనున్నాయి. అక్టోబర్ 12 నుంచి నవంబర్ 12 వరకు ఈ టోర్నీ జరుగుతుంది. 2030 టీ20 ప్రపంచకప్‌కు ఇంగ్లండ్, స్కాట్లాండ్, ఐర్లాండ్ ఆతిథ్యం ఇవ్వనున్నాయి. జూలై 4 నుంచి ఆగస్టు 4 వరకు మ్యాచ్‌లు జరగనున్నాయి. 2032, 2034 టీ20 ప్రపంచకప్‌ల తేదీలను ప్రకటించినా.. వేదికల వివరాలను మాత్రం వెల్లడ ించలేదు.వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ కూడా ఖరారువరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌ను రెండేళ్లకు ఒకసారి జూన్‌లో నిర్వహించే విధానం 2035 వరకు కొనసాగనుంది. 2029, 2031 ఫైనల్స్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. 2033, 2035 ఫైనల్స్ వేదికలను తర్వాత ప్రకటిస్తారు. ఇక 2033లో ఛాంపియన్స్ ట్రోఫీ కూడా జరగనుంది. అక్టోబర్ 2 నుంచి 23 వరకు ఈ టోర్నీ నిర్వహించేందుకు తేదీలు ఖరారు చేశారు. 2035 వన్డే ప్రపంచకప్ అక్టోబర్ 2 నుంచి నవంబర్ 18 వరకు జరగనుంది. అయితే ఈ రెండు టోర్నీలకు ఆతిథ్య దేశాల పేర్లను ఐసీసీ ఇంకా ప్రకటించలేదు.లాస్ ఏంజిలిస్ ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు ప్రత్యేక స్థానం2028లో అమెరికాలోని లాస్ ఏంజిలిస్ వేదికగా జరిగే ఒలింపిక్స్‌లో క్రికెట్ కూడా భాగం కానుంది. 128 ఏళ్ల విరామం తర్వాత క్రికెట్‌కు ఒలింపిక్స్‌లో చోటు దక్కనుంది. ఈ పోటీలకు అర్హత సాధించే పురుషుల జట్ల క్వాలిఫయర్‌ను బంగ్లాదేశ్‌లో 2028 ఫిబ్రవరి 5 నుంచి 13 వరకు నిర్వహించనున్నారు. మహిళల క్వాలిఫయర్ ఫిబ్రవరి 26 నుంచి మార్చి 5 వరకు అమెరికాలో జరగనుంది. ఈ ఎరాబోయే ఏళ్లలో అంతర్జాతీయ క్రికెట్ క్యాలెండర్ మరింత ఆసక్తికరంగా మారనుంది.

విదేశాల్లో చౌక.. భారత్‌లో ఎక్కువ..



బంగారం ధరలు తగ్గినా మనకు లాభం లేదే..

బంగారం ధరల గురించి తెలుసుకునేందుకు ప్రతీఒక్కరూ ఆసక్తి చూపిస్తూ ఉంటారు. గోల్డ్ కొనుగోలు చేయకపోయినా సరే రోజువారీ ధరలు ఎలా ఉన్నాయనేది తెలుసుకునే ప్రయత్నం చేస్తుంటారు. భారతీయులకు బంగారం అంటే ఎంత ప్రతీ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రపంచంలోనే భారత్‌లో బంగారం వినియోగం ఎక్కువగా ఉంటుంది. అయితే ప్రపంచ దేశాలతో పోలిస్తే ఇప్పటికీ భారత్‌లో బంగారం ఖరీదైనదిగా ఉంది.ఈ ఏడాది జనవరిలో బంగారం ధర ఆల్ టైం రికార్డ్ స్థాయికి చేరుకోగా.. ఆ తర్వాత పడిపోతూ వస్తోంది. ఇప్పటివరకు గరిష్ట స్థాయి నుంచి ధరలు అంతర్జాతీయ మార్కెట్లో 21.4 శాతం తగ్గాయి. అయితే దేశీయ మార్కెట్లో మాత్రం 14.9 శాతం మాత్రమే తగ్గాయి. అంతర్జాతీయ ధరలతో పోలిస్తే భారత్‌లో తక్కువ స్థాయిలో బంగారం ధరలు తగ్గాయి. దీని వెనుక ప్రధానంగా రెండు కారణాలు వినిపిస్తున్నాయని చెప్పవచ్చు.డాలర్‌తో పోలిస్తే భారత రూపీ విలువ బలహీనంగా ఉంది. భారత్ ఎక్కువగా విదేశాల నుంచి బంగారం దిగుమతి చేసుకుంటుంది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.96 వరకు ఉంది. దీంతో బంగారంను దిగుమతి చేసుకోవడం వల్ల రూపాయల్లో ఎక్కువ చెల్లించాల్సి వస్తుంది. ఈ కారణం వల్ల దేశంలో బంగారం ధరల్లో తగ్గుదల అంతర్జాతీయ ధరలతో పోలిస్తే తక్కువగా ఉంటుంది.ఈ పరిణామాన్ని గమనిస్తే అంతర్జాతీయ ధరలు, భారత ధరల్లో స్వల్ప తేడాలు ఉంటాయని అర్థం చేసుకోవచ్చు. ఇక రెండో కారణం బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచడం. దిగుమతి చేసుకునే బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచింది. ఇది కూడా ధరలపై ప్రభావితం చూపిస్తుంది. ఈ ఏడాది మార్చిలో దిగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం 6 శాతం నుంచి ఏకంగా 15 శాతానికి పెంచింది. అదనంగా 9 శాతం పెరిగినట్లయింది.

ఈ పరిణామాన్ని గమనిస్తే అంతర్జాతీయ ధరలు, భారత ధరల్లో స్వల్ప తేడాలు ఉంటాయని అర్థం చేసుకోవచ్చు. ఇక రెండో కారణం బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచడం. దిగుమతి చేసుకునే బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచింది. ఇది కూడా ధరలపై ప్రభావితం చూపిస్తుంది. ఈ ఏడాది మార్చిలో దిగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం 6 శాతం నుంచి ఏకంగా 15 శాతానికి పెంచింది. అదనంగా 9 శాతం పెరిగినట్లయింది.ఈ రెండు కారణాల వల్ల అంతర్జాతీయ మార్కెట్లతో పోలిస్తే భారత్ మార్కెట్లో బంగారం ధరల్లో తేడాలు ఉన్నాయి. డాలర్ బలపడటం, యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్లను పెంచడంతో యూఎస్ ట్రెజరీ బాండ్ల రాబడులు పెరిగాయి. దీంతో పెట్టుబడిదారులు బాండ్లకు తమ పెట్టుబడులను మార్చుకోవడంతో బంగారం ధరలు తగ్గుతూ వస్తోన్నాయి. అమెరికా–ఇరాన్ యుద్ధం వల్ల ద్రవ్య లభ్యత తగ్గింది. ఇది కూడా ధరల తగ్గుదలకు కారణంగా చెప్పవచ్చు. పెట్టుబడులను మార్చుకోవడంతో బంగారం ధరలు తగ్గుతూ వస్తోన్నాయి. అమెరికా–ఇరాన్ యుద్ధం వల్ల ద్రవ్య లభ్యత తగ్గింది. ఇది కూడా ధరల తగ్గుదలకు కారణంగా చెప్పవచ్చు

కోహ్లీ, రోహిత్ కానే కాదు.. రికార్డులే అతడి బ్రాండ్.. రహానే ఆసక్తికర కామెంట్స్..!



భారత క్రికెట్‌లో కొత్త తరం నాయకుడిగా ఎదుగుతున్న శుభ్‌మన్ గిల్ తన ఆటతో పాటు కెప్టెన్సీలోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. జట్టుకు నాయకత్వ బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా అతడి బ్యాటింగ్ జోరు తగ్గలేదు. తాజాగా మాజీ భారత కెప్టెన్ అజింక్య రహానే గిల్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ గురించి కాకుండా గిల్ ప్రదర్శనను ప్రత్యేకంగా ప్రస్తావించడం ఆసక్తికరంగా మారింది.తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన రహానే.. గిల్ బ్యాటింగ్ అద్భుతంగా ఉందని పేర్కొన్నాడు. అతడి రికార్డులు ఎన్నో విషయాలను చెబుతున్నాయని ప్రశంసించాడు. ముఖ్యంగా గిల్‌లో తనకు బాగా నచ్చేది ఆత్మవిశ్వాసమని వెల్లడిం చాడు. మైదానంలోకి అడుగుపెట్టే విధానం, ఆటపై చూపించే ఉద్దేశం, ప్రతి పరిస్థితిలోనూ ధైర్యంగా ఆడే తీరు ప్రత్యేకమని చెప్పాడు.

ఫామ్ ఎప్పుడూ ఒకేలా ఉండదని, ఒక మ్యాచ్‌లో పరుగులు చేసిన ఆటగాడు మరో మ్యాచ్‌లో విఫలమయ్యే అవకాశం ఉంటుందని రహానే అభిప్రాయపడ్డాడు. అయితే గిల్‌లో ఉన్న ఆత్మవిశ్వాసం అతడిని ప్రత్యేకంగా నిలబెడుతోందని తెలిపాడు.223 పరుగులతో ప్రపంచ రికార్డు!గిల్ ఇటీవల సాధించిన కొన్ని అద్భుత మైన ఇన్నింగ్స్‌లు అతడి ప్రతిభకు నిదర్శనం. వెస్టిండీస్‌తో గువాహటిలో జరిగిన రెండో వన్డేలో భారీ లక్ష్య ఛేదన సందర్భంగా అజేయంగా 133 బంతుల్లో 223 పరుగులు చేశాడు. కేవలం 117 బంతుల్లోనే డబుల్ సెంచరీ పూర్తి చేసి పురుషుల వన్డేల్లో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ రికార్డు సృష్టించాడు. వన్డేల్లో కెప్టెన్‌గా అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగానూ నిలిచాడు.

ఇంగ్లండ్‌పై టెస్టుల్లోనూ విధ్వంసం!

టెస్ట్ క్రికెట్‌లోనూ గిల్ తన సత్తా చాటాడు. ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లోనూ 161 పరుగులతో సెంచరీ సాధించాడు. ఒకే టెస్టులో కెప్టెన్‌గా రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ శతకాలు బాదడం అతడి ప్రత్యేక ప్రదర్శనగా నిలిచింది.

కెప్టెన్‌గా కూడా మెరుగవుతున్నాడు!

గిల్‌లో రహానే గుర్తించిన మరో ముఖ్యమైన లక్షణం నాయకత్వం. ఆటగాళ్లను సమర్థంగా నిర్వహించడం, బౌలర్లను సరైన సమయంలో మార్చడం, మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం అతడిలో కనిపిస్తున్నాయని ప్రశంసించాడు. ప్రతి సిరీస్‌తో కెప్టెన్‌గా గిల్ మరింత పరిణతి సాధిస్తున్నాడని పేర్కొన్నాడు.చివరిగా..బ్యాటింగ్‌లో పరుగుల వరద పారిస్తూ, కెప్టెన్సీలోనూ తనదైన ముద్ర వేస్తున్న గిల్‌పై రహానే ప్రశంసలు అతడి

వరుసగా పతనమవుతున్న బంగారం, వెండి ధరలు.. కొనుగోలుకు ఇదే సరైన సమయమా?



దేశంలో బంగారం, వెండి ధరలలో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. గత కొన్ని రోజులుగా పతనమవుతున్న ధరలు.. తాజాగా కూడా తగ్గుముఖం పడుతున్నాయి. గత నాలుదైదు రోజులుగా భారీగా తగ్గుముఖం పడుతున్నాయి. తాజాగా నవంబర్ 16న దేశంలో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..

తెలుగు రాష్ట్రాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,37,610 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,26,140 వద్ద కొనసాగుతోంది.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,37,760 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,26,290 వద్ద కొనసాగుతోంది.


ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,37,610 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,26,140 వద్ద కొనసాగుతోంది.ఇక వెండి విషయానికొస్తే.. ఇది కూడా రికార్డు స్థాయిలో పతనం అవుతోంది. కిలో సిల్వర్ ధర రూ2,94,900 వద్ద ట్రేడవుతోంది.

అమెరికన్ డాలర్ కదలికలు, ప్రపంచ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ధరలలో హెచ్చుతగ్గులు కొనసాగే అవకాశం ఉంది. కాగా బంగారం ధరలు తగ్గడానికి ప్రధాన కారణాల్లో ముఖ్యంగా ముడి చమురు ధరలు తగ్గడం, అమెరికన్ డాలర్ సాపేక్షంగా స్థిరంగా ఉండటం దేశీయ బులియన్ మార్కెట్‌కు మద్దతునిచ్చాయని, ఇది బంగారం ధరల పునరుద్ధరణకు దారితీసిందని నిపుణులు పేర్కొంటున్నారు. బ్రోకరేజ్ సంస్థ లెమన్ రీసెర్చ్ హెడ్ గౌరవ్ గార్గ్ ప్రకారం ఇటీవల అంతర్జాతీయ బంగారం ధరలు తగ్గడం దీపావళి పండుగ సీజన్‌లో బంగారం ఆభరణాల కొనుగోళ్లను ప్రోత్సహించిందని పేర్కొన్నారు.నగలు కొనేవారు గుర్తుంచుకోండి అయితే ఇక్కడ పేర్కొన్న ధరలు సూచిక ధరలు మాత్రమే. బంగారు నగలు కొనుగోలు చేసేటప్పుడు బంగారం స్వచ్ఛత, తయారీ ఛార్జీలు, వృథా ఖర్చులు, వర్తించే పన్నులు కలిపి తుది బిల్లు మారుతుంది. అలాగే ఒక నగల దుకాణం నుంచి మరో దుకాణానికి ధరల్లో స్వల్ప తేడా ఉండొచ్చు. కాబట్టి కొనుగోలు చేసే ముందు ఆ రోజు షాపులో ఉన్న ధరను నిర్ధారించుకోవాలి.



అందుకే దుల్కర్ సల్మాన్ గ్రాఫ్ రోజురోజుకు పెరుగుతోంది

మహానటి, సీతారామం, లక్కీ భాస్కర్ సినిమాలతో తెలుగులో హ్యాట్రిక్ హిట్స్ సొంతం చేసుకున్నారు మలయాళం స్టార్ హీరో దుల్కర్ సల్మాన్. ఇప్పుడు మరో హిట్ కట్టేందుకు రెడీ అయ్యారీ హ్యాండ్సమ్ హీరో. పవన్ సాధినేని దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ నటించిన లేటెస్ట్ సినిమా ఆకాశంలో ఒక తార. కొత్తమ్మాయి సాత్విక వీరవల్లి ఇందులో హీరోయిన్ గా నటిస్తోంది. మరో కీలక పాత్రలో శ్రుతి హాసన్ యాక్ట్ చేస్తోంది. సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం ఈ సినిమాను నిర్మిస్తుంకకు హాజరైంది. అలాగే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ..'దుల్కర్ సల్మాన్ కు తెలుగులో చాలా మంది ఫ్యాన్స్ ఉన్నారు. ఆయన నాకు చాలా ఏళ్లుగా తెలుసు. మలయాళంలో బ్యాక్ టు బ్యాక్ హిట్ సినిమాలు తీశారు. ఆయన గ్రాఫ్ రోజురోజుకు పెరుగుతోంది. మలయాళం తర్వాత తమిళంలోకి ఎంట్రీ ఇచ్చారు. దిగ్రేట్ మణిరత్నం లాంటి డైరెక్టర్లతో సినిమాలు తీశారు. ఇక తెలుగులో కూడా మహానటి, సీతారామం, లక్కీ భాస్కర్ సినిమాలు తీశారు. దుల్కర్ సినిమాల సెలెక్షన్ చాలా బాగుంటుంది. ఇప్పుడు ఆయన గ్రాఫ్ రోజు రోజుకు పెరుగుతోంది. ఈ సినిమా కూడా మంచి విజయం సాధించాలి. హీరోయిన్ సాత్విక వీరవల్లికి ఈ మూవీ గ్రాండ్ లాంఛ్ అవ్వాలి. అలాగే ఈ చిత్రం ఇంత బాగా వచ్చేందుకు కృషి చేసిన వారందరికీ నా విషెస్.. ఈ మూవీ సూపర్ హిట్ అవ్వాలి' అని ఆకాంక్షించారు అల్లు అర్జున్.డగా.. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా, లైట్‌బాక్స్ మీడియా సంస్థలు సంయుక్తంగా ఈ మూవీని సమర్పిస్తున్నాయి. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్లు, గ్లింప్స్ కు అభిమానుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇక అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ ఎమోషనల్ లవ్ స్టోరీ నవంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఆదివారం (నవంబర్ 16) హైదరాబాద్‌లోని జేఆర్‌సీ కన్వెన్షన్ హాల్‌లో ఆకాశంలో ఒక తార మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను గ్రాండ్ గా నిర్వహించారు. దుల్కర్, సాత్వికతో పాటు చిత్ర బృందమంతా ఈ వేడుకకు హాజరైంది. అలాగే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ..'దుల్కర్ సల్మాన్ కు తెలుగులో చాలా మంది ఫ్యాన్స్ ఉన్నారు. ఆయన నాకు చాలా ఏళ్లుగా తెలుసు. మలయాళంలో బ్యాక్ టు బ్యాక్ హిట్ సినిమాలు తీశారు. ఆయన గ్రాఫ్ రోజురోజుకు పెరుగుతోంది. మలయాళం తర్వాత తెలుగులో కూడా మహానటి, సీతారామం, లక్కీ భాస్కర్ ఎతెలుగులో కూడా మహానటి, సీతారామం, లక్కీ భాస్కర్ సినిమాలు తీశారు. దుల్కర్ నిమాలు తీశారు. దుల్కర్ సినిమాల సెలెక్షన్ చాలా బాగుంటుంది. ఇప్పుడు ఆయన గ్రాఫ్ రోజు రోజుకు పెరుగుతోంది. ఈ సినిమా కూడా మంచి విజయం సాధించాలి. హీరోయిన్ సాత్విక వీరవల్లికి ఈ మూవీ గ్రాండ్ లాంఛ్ అవ్వాలి. అలాగే ఈ చిత్రం ఇంత బాగా వచ్చేందుకు కృషి చేసిన వారందరికీ నా విషెస్.. ఈ మూవీ సూపర్ హిట్ అవ్వాలి' అని ఆకాంక్షించారు అల్లు అర్జున్.



టీవీ షోస్ తో పాటు అప్పుడప్పుడు సినిమాల్లోనూ మెరుస్తోంది బిగ్ బాస్ ఫేమ్ అషూరెడ్డి. అలాగే అప్పుడప్పుడు వివాదాస్పద విషయాలతోనూ వార్తల్లో నిలుస్తోందీ అందాల తార. ఈ నేపథ్యంలో తాజాగా ఓ పాడ్ కాస్ట్ కు హాజరైన అషూరెడ్డి తన పర్సనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది.అషూరెడ్డి.. తెలుగు ఆడియెన్స్ కు ఈ అందాల తార గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. టిక్‌టాక్ వీడియోలు, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌తో సోషల్ మీడియాలో గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ.. జూనియర్ సమంతగా మంచి పాపులారిటీ సంపాదించుకుంది. ఆ తర్వాత బుల్లితెరపై యాంకర్‌గా అడుగుపెట్టింది. యాంకర్ గా తన ట్యాలెంట్ చూపించింది. ఇక వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మతో చేసిన బోల్డ్ ఇంటర్వ్యూతో ఒక్కసారిగా వైరల్ అయిపోయింది అషూ రెడ్డి. ఆపై బిగ్ బాస్ తెలుగు రియాలిటీ షోలో పాల్గొని మరింత క్రేజ్ సంపాదించుకుంది. ఆ మధ్యన కొన్ని తెలుగు సినిమాల్లోనూ కనిపించిన అషూరెడ్డి ప్రస్తుతం బుల్లితెరపై బిజీ బిజీగా ఉంటోంది. అదే సమయంలో వివాదాస్పద విషయాలతో తరచూ వార్తల్లో నిలుస్తోంది. ఆ మధ్యన తనని పెళ్లి చేసుకుంటానని నమ్మించి అషూ రెడ్డి మోసం చేసిందని హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అంతేకాదు తన టీవీ షోస్ తో పాటు అప్పుడప్పుడు సినిమాల్లోనూ మెరుస్తోంది బిగ్ బాస్ ఫేమ్ అషూరెడ్డి. అలాగే అప్పుడప్పుడు వివాదాస్పద విషయాలతోనూ వార్తల్లో నిలుస్తోందీ అందాల తార. ఈ నేపథ్యంలో తాజాగా ఓ పాడ్ కాస్ట్ కు హాజరైన అషూరెడ్డి తన పర్సనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది.నుంచి రూ.9.35 కోట్లు కాజేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇందులో నిజనిజాల సంగతి పక్కన పెడితే తాను జీవితంలో అసలే పెళ్లి చేసుకోనంటుంది అషూరెడ్డి. తాజాగా ఓ పాడ్ కాస్ట్ కు హాజరైన ఆమె తన ప్రొఫెషనల్ అండ్ పర్సనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది.ఈ సందర్భంగా పెళ్లి మీద మీ అభిప్రాయం ఏంటని అడగ్గా.. థూ అని ఉమ్మేసింది అషూరెడ్డి. 'ప్రేమ, పెళ్లి అనేవి నా మైండ్‌లోనే కాదు మనసులో కూడా లేవు. ఒకవేళ భవిష్యత్తులో ఎప్పుడైనా వస్తే అప్పుడు చూస్తాను' అని చెప్పుకొచ్చింది అషూరెడ్డి. ఇక డ్రింకింగ్ అలవాటు గురించి మాట్లాడుతూ.. ' బ్యాడ్ పీపుల్‌తో ఏదైతే జర్నీ చేశానో అప్పుడు డ్రింకింగ్ అలవాటు ఉండేది. అయితేటీవీ షోస్ తో పాటు అప్పుడప్పుడు సినిమాల్లోనూ మెరుస్తోంది బిగ్ బాస్ ఫేమ్ అషూరెడ్డి. అలాగే అప్పుడప్పుడు వివాదాస్పద విషయాలతోనూ వార్తల్లో నిలుస్తోందీ అందాల తార. ఈ నేపథ్యంలో తాజాగా ఓ పాడ్ కాస్ట్ కు హాజరైన అషూరెడ్డి తన పర్సనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది.ం మొదలుపెట్టాను. ఎందుకంటే మన శరీరమే మనకు దేవాలయం. దాన్ని నువ్వు బాగా చూసుకుంటే అది ఎప్పటికైనా నిన్ను కాపాడుతుంది. ఈ ఆలోచన రాకముందు వరకు తాగేదాన్ని' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ బిగ్ బాస్ బ్యూటీ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.

అందుకే తాగడం మానేశా..





మెగా హీరో సినిమాలో ఛాన్స్.. ఆ ఒక్క కారణంతో రిజెక్ట్ చేసిన బండి సరోజ్ కుమార్

ఇండిపెండెంట్ ఫీచర్ ఫిల్మ్‌గా విడుదలైన 'మాంగళ్యం' సినిమాతో యూట్యూబ్‌లో మంచి క్రేజ్ తెచ్చుకున్నాడు బండి సరోజ్ కుమార్. ఆ తర్వాత 'నిర్భంధం', 'పరాక్రమం' తదితర సినిమాలతోనూ పబ్లిక్ స్టార్ గా పాపురల్ అయ్యాడు. రా అండ్ రస్టిక్‌గా వాస్తవిక సమాజానికి దగ్గరగా ఉండే కథలు, పాత్రలతో సినిమాలను తెరకెక్కించడం బండి సరోజ్ కుమార్ ప్రత్యేకత. ఇతని యాక్టింగ్, మేకింగ్, టేకింగ్ కు చాలా మంది ఫ్యాన్స్ ఉన్నారు. సహజంగా ఈ నటుడి సినిమాల్లో కథ, కథనం, డైలాగ్స్, పాటలు, ఎడిటింగ్, దర్శకత్వం, పాటలు.. ఇలా అన్నీ బాధ్యతలు బీఎస్కేనే చూసుకుంటాడు. అయితే ఆ మధ్యన కాస్త డిఫరెంట్ గా సుమ కనకాల కుమారుడు రోషన్ సినిమా 'మోగ్లీ'లో విలన్ గా ఆకట్టుకున్నాడు. దీని తర్వాత ఇప్పుడు మళ్లీ 'ఛత్రి' అనే మరో కొత్త సినిమాతో ఆడియెన్స్ ముందుకు వస్తున్నాడీ పబ్లిక్ స్టార్. ఈ సినిమాకు కూడా స్టోరీ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్, లిరిక్స్, ఎడిటింగ్, మ్యూజిక్, దర్శకత్వం, నిర్మాణం ఇలా చాలా బాధ్యతల్ని బండి సరోజ్ కుమార్ నిర్వహించడం గమనార్హం. దీంతో మెయిన్ స్ట్రీమ్ బ్యానర్ మీద సరోజ్, ప్రమోద్ పడమటి, పృథ్వీ చౌహాన్ నిర్మాణంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఐశ్వర్య బోరా, దివ్య జ్యోతి, శ్లోకా, ప్రవీన్, మోహన్ ఆర్య, జీవా బాలచందర్, ప్రియాంక సింగ్ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా టీజర్ రీలీజ్ కాగా ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది.ఇందుకు సరోజ్ ఒక కారణం కూడా చెప్పాడు. తాను ఇతర హీరోల సినిమాల్లో సహాయక పాత్రలు చేయకూడదని ముందుగానే నిర్ణయించుకున్నాడట. సొంతంగా సినిమాలు తీస్తూ హీరోగా ఎదగాలనేది తన ఆలోచన అని డైరెక్టర్ తో చెప్పారట. అలా పెద్ది సినిమాలో అవకాశం వచ్చినా సున్నితంగా రిజెక్ట్ చేశారట బీఎస్కే. అయితే పెద్ది సినిమాను రిజెక్ట్ చేసినా కూడా తన పరాక్రమం ఈవెంట్ కు ఏమి మనసులో పెట్టుకోకుండా బుచ్చిబాబు హాజరయ్యాడని సరోజ్ ప్రశంసలు కురిపించారు.



టాలీవుడ్ హీరోయిన్ రేణు దేశాయ్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్ గా ఉంటారో చెప్పక్కర్లేదు. నిత్యం ఏదోక విషయంపై తన అభిప్రాయాలను పంచుకుంటారు. అలాగే అకీరా నందన్, ఆద్యకు సంబంధించిన ఫోటోస్ షేర్ చేస్తుంటారు. తాజాగా ఆమె చేసిన ఓ ఆసక్తికర పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. సమాజంలో కష్టాలు ఎదుర్కొనే మనుషులు.. వారి పట్ల చూపాల్సిన మానవత్వం గురించి వెల్లడించింది.టాలీవుడ్ నటి రేణు దేశాయ్ గురించి చెప్పక్కర్లేదు. ఒకప్పుడు కథానాయికగా అలరించిన ఆమె ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసి కీలకపాత్రలు పోషిస్తుంది. మరోవైపు సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటుంది. తాజాగా ఆమె తన ఇన్ స్టా వేదికగా చేసిన తాజా పోస్ట్ నెట్టింట చర్చనీయాంశంగా మారింది. సమాజంలో మనుషులు ఎదుర్కొనే కష్టాలు, తోటివారి పట్ల మానవత్వం చూపాల్సిన అవసరం గురించి ఆమె అనేక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా కష్టకాలంలో ఉన్న వ్యక్తులను టార్గెట్ చేసి విమర్శించడం, వారిని మరింత మానసిక క్షోభకు గురిచేయడం, కింద పడిపోయిన వాళ్లను తొక్కడంఎందుకంటే సమాజంగా మనం మంచిగా చేయగలమని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను. లేదు, నేను దయగా, తెలివిగా ఉండటానికి ఏ ం చాలా అమానుషమని అన్నారు. వాళ్లు ఏ స్థాయిలో ఉన్నా వాళ్లు కూడా ఒక మనిషే అని గుర్తించాలని.. మన ఇళ్లు బాగాలేనప్పుడు ఇతరుల ఇళ్లపై రాళ్లు వేయొద్దని రాసుకొచ్చింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్ సంస్కృతి, విమర్శలపై పరోక్షంగా స్పందిస్తూ ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. "ఇప్పటికే కాస్త పడిపోయిన వాళ్లని తొక్కడం అమానుషం!. వాళ్ళు ఈ స్థాయి లో ఉన్నా, వాళ్ళు కూడా ఒక మనిషి. ఒకరి సంతాపం, ఒక పేరెంట్ ఓ, లేదా ఎవరైనా తోబుట్టువు అని మార్చిపోకూడదు. మనమే అసంపూర్ణమైన అద్దాల ఇళ్లలో నివసిస్తున్నప్పుడు దయచేసి ఇతరుల ఇళ్లపై రాళ్లు రువ్వకండి. మనమందరం మానవులం, తాదాత్మ్యం, దయ మానవులుగా పిలవబడే మొదటి ప్రాథమిక అవసరాల! (నేను ఈ మాటలు రాశాను కాబట్టి మీ తెలివితక్కువ ఊహాగానాలు ప్రారంభించవద్దు ఎందుకంటే సమాజంగా మనం మంచిగా చేయగలమని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను. లేదు, నేను దయగా, తెలివిగా ఉండటానికి ఏ పేటీయం నుంచి డబ్బులు అందుకోలేదు. ఇది కేవలం నా మనసులోని మాటలు మాత్రమే" అంటూ రాసుకొచ్చింది. ప్రస్తుతం ఆమె పోస్ట్ నెట్టింట వైరలవుతుంది.ఇక సినిమాల విషయానికి వస్తే, వెండితెరకు కొంతకాలం దూరంగా ఆమె ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ లో కీలకపాత్రలు ఎంచుకుంటున్నారు. రవితేజ నటించిన టైగర్ నాగేశ్వరరావు సినిమాతో రీఎంట్రీ ఇచ్చిన ఆమె.. ఇప్పుడు బ్యాక్ టూ బ్యాక్ చిత్రాల్లో నటిస్తున్నారు.

ఒక వ్యక్తి కష్టంలో ఉంటే.. రేణు దేశాయ్ పోస్ట్ వైరల్..

పెళ్లిపీటలెక్కనున్న 'ఇరుముడి' హీరోయిన్..



ఈ ఏడాది తెలుగులో బ్లాక్ బస్టర్ గా నిలిచిన సినిమాల్లో 'ఇరుముడి' ఒకటి. శివ నిర్వాణ తెరకెక్కించిన ఈ డివోషినల్ థ్రిల్లర్ లో మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించాడు. బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా నిలిచిన ఈ సినిమాలో ప్రియా భవానీ శంకర్ హీరోయిన్ గా నటించింది. చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ మూవీ ఏకంగా రూ. 250 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ సినిమాలో రవితేజకు భార్యగా, ఓ పాపకు తల్లిగా అద్భుతంగా నటించింది కోలీవుడ్ బ్యూటీ ప్రియా భవానీ శంకర్. కాగా ఎన్నో ఏళ్లుగా సినిమాలు చేస్తోందీ అందాల తార. తమిళంతో పాటు తెలుగులోనూ హీరోయిన్ గా చేస్తోంది. అయితే ఇరుముడి హిట్ తో ఈ ముద్దుగుమ్మకు మంచి క్రేజ్ వచ్చింది. ప్రస్తుతం ప్రొఫెషనల్ లైఫ్ పరంగా ఫుల్ హ్యాపీ మూడ్ లో ఉన్న ప్రియా భవానీ శంకర్ వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఒక శుభవార్త చెప్పింది. త్వరలోనే ఈ ముద్దుగుమ్మ పెళ్లిపీటలెక్కనుంది. తన ప్రియుడు రాజ్ వెల్ రాజ్ తో కలిసి వైవాహిక బంధంలోకి అడుగు పెట్టనుందని కోలీవుడ్ లో టాక్. ఇప్పటికే వీరి పెళ్లి పనులు కూడా మొదలయ్యాయి. తాజాగా ప్రియా తన ఇన్ స్టా స్టోరీలో ప్రీ వెడ్డింగ్ ఫొటోస్ షేర్ చేయడం ఈ వార్తలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. ఈ ఫొటోల్లో సంప్రదాయ దుస్తులతో పాటు మెడలో మల్లెపూల దండలతో కనిపించారు ప్రియా భవానీ శంకర్- రాజ్. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరలవుతున్నాయి. పెద్దల ఆశీర్వాదంతో పెళ్లిపీటలెక్కనున్నట్లు సమాచారం.

ప్రజాబలం

ఘనపూర్ రోడ్డు శ్రీనివాస్ రెడ్డి ఫామ్ హౌస్ను పక్కన నైటు ట్రాన్స్ఫర్ ని దొంగలించిన గుర్తుతెలియని వ్యక్తులు

■ రోజురోజుకు పేట్రేగిపోతున్న దొంగల ముఠా, ఇప్పటివరకు అదుపులోకి తీసుకోలేని అధికారులు



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 16 (ప్రజాబలం) మర్పల్లి మండలంవికారాబాద్ జిల్లా: పట్లూర్ గ్రామంలోని ఘనపూర్ రోడ్ శ్రీనివాస్ రెడ్డి పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్ ను ఇప్పి అందులో ఉన్న మెటీరియల్ ఆయిల్ తీసుకొని పైన ఉన్న బుర్రను పారవేసి నా దొంగలు వర్షాధారం లేక అనేక ఇబ్బందులు పడుతున్న రైతులకు ఈ దొంగల బాధ ఎక్కువ అయిందని ఇరుపకలో ఉన్న రైతులు ఆవేదన వ్యక్తపరిచారు ఆలుగడ్డ ఉల్లిగడ్డ టమాట వంకాయ కూరగాయలు పండించుకుంటున్నటువంటి రైతులు ఉదయం చూడగానే కట్టపైన ట్రాన్స్ఫార్మర్ కింద పడి ఉంది మా గ్రామమే కాకుండా ఇతర గ్రామాల్లో కూడా ఈమధ్య దొంగల బెరడా ఎక్కువగా అయింది కాబట్టి అధికారులు స్పందించి యంత్రాంగాన్ని పట్టిష్ఠపరిచి దొంగల ముఠాను పట్టి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా రైతుల ఆవేదన అర్థం చేసుకోవాలని మరియు వెంటనే పంటలు పాడైపోకుండా ఎలక్ట్రిక్ బోర్డు వారు స్పందించి త్వరితముగా ట్రాన్స్ఫార్మర్ బిగించి రైతులను ఆదుకోవాలని చుట్టుపక్కల పొలాల రైతులు మరియు మాజీ ఎంపిటిసి నపారి రాజు,ఆవేదన వ్యక్తపరిచారు

నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

■ రాష్ట్రవ్యాప్తంగా 4.63 లక్షల మందికి కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు

■ శాసనమండలి ప్రభుత్వ చీఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం,నవంబర్ 16: నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ విధానాలను అమలు చేస్తోందని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ఎన్నో ఏళ్లుగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి ప్రభుత్వం కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేసిందని తెలిపారు.మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని బోడుప్పల్ ఎస్ఎస్ఎస్ ఫంక్షన్ హాల్, ఘట్కేసర్ సర్కిల్ బంధన్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన కొత్త చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.
ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 4.63 లక్షల మందికి వివిధ రకాల చేయూత పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రతి నెలా రూ.114 కోట్లు ఖర్చు చేయనుందని తెలిపారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో 25,553, మేడ్చల్ నియోజకవర్గంలో 6,681 కొత్త పింఛన్లు మంజూరైనట్లు వివరించారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు, రూ.500కే వంట గ్యాస్ వంటి పథకాల ద్వారా అండగా నిలుస్తున్నట్లు చెప్పారు.
ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వాలు ఏవైనా పేదల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మేడ్చల్ పరిసర ప్రాంతాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.150 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రాజకీయ పదవులు శాశ్వతం కాదని, ప్రజలకు అందించే సంక్షేమమే శాశ్వతమని పేర్కొన్నారు. ఇంకా పింఛన్లు అందని అర్హులందరికీ పింఛన్లు కల్పించాలని కోరారు.ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పింఛన్ మొత్తాన్ని రూ.4 వేలకు పెంచాలని కోరారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతిపక్ష పార్టీలను కూడా కలుపుకొని వెళ్లాలని సూచించారు.
జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ విజయకృష్ణారెడ్డి, జోనల్ కమిషనర్ రాధిక గుప్తా తదితరులు పాల్గొన్నారు.

మర్పల్లిలో నేడే నూతన పెన్షన్ మంజూరు పత్రాలు గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీద పంపిణీ



ప్రతినిధి నవంబర్ 16(ప్రజాబలం) మర్పల్లి మండలం వికారాబాద్ జిల్లా:మర్పల్లి మండలంలోని ఒంటరి మహిళలు, వికలాంగులు మరియు వయోవృద్ధులకు 842 దరఖాస్తులలో 705నూతన పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుంది.
తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ శాసనసభాపతిగడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుంది కావున సంబంధిత లబ్ధిదారులందరూ ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావల సిందిగా కోరుతున్నాము.స్థలం: మర్పల్లి తహసీల్దార్ కార్యాలయంలోసమయం: ఉదయం 10 గంటలకు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఏ ఎం సి చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, డైరెక్టర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐనాయకులు, పాపులర్ మీడియా, మహిళా కాంగ్రెస్, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మర్పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్ తెలిపారు

యువతకు విదేశీ ఉద్యోగ అవకాశాలు

■ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 16: మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా ఉపాధి అధికారి శ్రీమతి ఎం. రాధిక తెలిపారు. వివిధ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నియామక అవకాశాలు కల్పిస్తున్నామని, అర్హత కలిగిన యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ నెల 19న టామ్‌కామ్ ఆధ్వర్యంలో విదేశీ ఉద్యోగ అవకాశాల సమాచారం, నియామక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ పరిధిలోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ ప్రత్యేక నియామక కార్యక్రమం నవంబర్ 19, 2026న మేడ్చల్‌లోని అల్వాల్ ఐటిఐ ప్రాంగణంలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుంది.

● అభ్యర్థులు తీసుకురావాల్సిన ధ్రువపత్రాలు:

ఎస్ఎస్‌సీ సర్టిఫికెట్
బోనాఫైడ్ సర్టిఫికెట్
ఆధార్ కార్డు
నివాస ధ్రువపత్రం
పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు
మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు www.tomcom.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని లేదా 080-35524946 హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.అదనపు సమాచారం కోసం ఎస్-09 ఐడీఓసీ, అంతాయిపల్లి గ్రామం, శామీర్‌పేట కార్యాలయాన్ని లేదా 98664 65024, 7842617596 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ ఉత్తర్వులను నిలిపివేయాలి



■ ప్రజావాణిలో తల్లిదండ్రుల వినతిపత్రం

కొల్చారం, నవంబర్ 16 (ప్రజా బలం): ప్రతినిధి:ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు, నాణ్యమైన బోధన అందుబాటులో ఉంటాయని నమ్మి తమ పిల్లలను చేర్పిస్తే, ఇప్పుడు ఉపాధ్యాయులను బదిలీ చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో అధికారులు ఆడుకుంటున్నారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.బడిబాట కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయడంతో, వారిపై నమ్మకంతో తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించామని వారు పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం కొల్చారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పలువురు ఉపాధ్యాయులను 'వర్క్ అడ్జస్ట్మెంట్', 'డిప్యూటేషన్' పేరిట ఇతర పాఠశాలలకు, మండలాలకు పంపించడంపై తల్లిదండ్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.
ఈ విషయంపై సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు వెంటనే వర్క్ అడ్జస్ట్మెంట్ ఉత్తర్వులను నిలిపివేసి, ఉపాధ్యాయులను యథా స్థానంలో కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్, పశు వైద్యాధికారి వీరేశం, విద్యుత్తు ఏ ఈ మహమ్మద్ అలీ, మరియు వినతి పత్రం అందజేసిన విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

■ వరిగుంతం లో 44 మందికి 'చేయూత' పెన్షన్ల మంజూరు

■ ఆవుల రాజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామ అధ్యక్షులు ఉపేందర్ గౌడ్



కొల్చారం, నవంబర్ 16(ప్రజాబలం): ప్రతినిధి:అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ నాయకులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి, కొల్చారం మండలం వరిగుంతం గ్రామానికి చెందిన 44 మంది అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం కొత్తగా 'చేయూత' పెన్షన్లను మంజూరు చేసింది. ఈ మేరకు మంజూరైన పెన్షన్లకు సంబంధించిన అధికారిక ప్రొసీడింగ్స్ కాపీలను గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఘనంగా అందజేశారు. కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ముత్యం గారి గోవర్ధన్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జోగిపేట ఉపేందర్ గౌడ్ లు మాట్లాడుతూ.. గతంలో పెన్షన్ల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన పేదలకు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరిగిందని అన్నారు. పేదల కష్టాలను గుర్తించి, పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి చేయూతనిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పోతంశెట్టిపల్లి గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.
అలాగే, గ్రామంలో పెన్షన్ల మంజూరుకు ప్రత్యేక చొరవ తీసుకున్న నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి , మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా అర్హులైన మిగిలిన పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని వారు భరోసా ఇచ్చారు. ప్రొసీడింగ్స్ కాపీలు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వ నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ మోహన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇరిగిపల్లి ఒంటరి ఆడబిడ్డలు



■ వితంతు వయో వృద్ధులకు పి ఎస్ ఆర్ గార్డెన్ లో దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా పింఛన్ ప్రొసిడింగ్లు పంపిణీ

సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 16 (ప్రజా బలం) సంగారెడ్డి జిల్లా: ఇ రిగిపల్లి గ్రామ ఒంటరి ఆడబిడ్డలకు వితంతు లకు వయవృద్ధులకు సంగారెడ్డి పి ఎస్ ఆర్ గార్డెన్ లో 17 మంగళవారం మధ్యాహ్నం మంత్రి రాజనర్సింహ , మరియు నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా పింఛన్ ప్రొసీడింగ్స్ పంపిణీ చేయడం జరుగుతుంది కాబట్టి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మన గ్రామ లోపింఛన్కుఅర్హులైన ఆడబిడ్డలు పింఛన్ ప్రెసిడెంట్ తీసుకోవడానికి సకాలంలో రావాల్సిందిగా నాలుగో వార్డ్ మెంబర్ మన్నే మచ్చేందర్ తెలిపారు మరి ముఖ్యంగా మన గ్రామ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్దలు సీనియర్ నాయకులు యువకులు కార్యక్రమానికి విచ్చేసి కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని మన్నే మా చందర్ తెలిపారు

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన విద్యుత్ శాఖ ఏఈ పై క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేసిన

■ జిల్లా కలెక్టర్ బోర్డుదే హేమంత్ సహదేవ రావు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 16కలెక్టరేట్: సోమవారం ములుగు మండలం ఇంచర్లలోని ఎంఆర్ గార్డెన్స్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ములుగు, వెంకటాపూర్ మండలాల లబ్ధిదారులకు నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమం జరుగుతున్నంతసేపు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ములుగు ఎంపీడీవో ముందస్తు ఆదేశాలు ఇచ్చినప్పటికీ, అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో అధికారిక కార్యక్రమానికి ఆటంకం కలగడంతో పాటు మంత్రి, ప్రజల సమక్షంలో జిల్లా యంత్రాంగానికి ఇబ్బందికర పరిస్థితి ఎదురైందని పేర్కొన్నారు. అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో, ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయడంలో, కార్యక్రమ ప్రాంగణంలో ప్రత్యేక సిబ్బందిని అందుబాటులో ఉంచడంలో ఏఈ బానోతు రవి విఫలమయ్యారని తెలిపారు. విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపాన్ని తీవ్రంగా పరిగణిస్తూ ఆయనపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను కోరినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

పేదల జీవితాల్లో కొత్త వెలుగులు.. ప్రజాప్రభుత్వం “చేయూత”

- రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల మందికి నూతన చేయూత పింఛన్
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి దనసరి అనసూయ ఎసీతక్క



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 16ములుగు:సోమవారం ములుగు మండలం ఇంచర్లలోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ములుగు, వెంకటాపూర్ మండలాలు, ములుగు మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వులను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4.5 లక్షల మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో సుమారు 3.5 లక్షల మంది మహిళలే ఉన్నారని, పింఛన్ల మంజూరులో మహిళలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత కల్పించిందన్నారు. మరో 13 వేల మంది నుంచి దరఖాస్తులు అందాయని తెలిపారు. అర్హత ఉండి ఇప్పటికీ పింఛన్లు అందని వారి దరఖాస్తులను పరిశీలించి తప్పకుండా పింఛన్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు.ములుగు జిల్లాలో అర్హులైన వారికి పింఛన్లు అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. గ్రామాల్లో పర్యటించిన సమయంలో ప్రజల నుంచి స్వయంగా దరఖాస్తులు స్వీకరించి అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. వితంతువులు, ఒంటరి మహిళలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా పింఛన్ల ద్వారా భరోసా కల్పిస్తున్నామన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అర్హులను గుర్తించి పింఛన్లు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి సొంత కాళ్లపై నిలబడాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి అన్నారు. మహిళా సంఘాలకు రూ.75 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మహిళల పేరిట మంజూరు చేస్తూ వారికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయంతో పాటు మహిళా సంఘాలకు బస్సులను కేటాయిస్తూ ఆదాయ వనరులను పెంపొందిస్తున్నట్లు పేర్కొన్నారు.వృద్ధ మహిళలకు సైతం మహిళా సంఘాల్లో సభ్యత్వం కల్పించి, రుణ సదుపాయాలు, జీవనోపాధి అవకాశాలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. కుటుంబ సభ్యుల ఆదరణ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధ మహిళలకు సంఘాల ద్వారా అండగా నిలుస్తున్నామన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణాలు అందిస్తూ వస్త్ర దుకాణాలు, కిరాణా దుకాణాల నిర్వహణ, కోళ్ల పెంపకం, మేకల పెంపకం వంటి స్వయం ఉపాధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులపై ఆర్థిక భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిమెంట్ కంపెనీలతో చర్చించి రూ.230కే సిమెంట్ బస్తా అందించేలా చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడంతో పాటు తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకునేందుకు ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు.కుటుంబ సంపాదన సభ్యుడిని కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించి ఆయా కుటుంబాలకు అండగా నిలవనున్నట్లు పేర్కొన్నారు.మహిళలు కష్టాలను అధిగమించి ఆర్థికంగా ఎదగాలని, కుటుంబాలను బలోపేతం చేయాలని మంత్రి సూచించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇంచర్ల గ్రామానికి చెందిన మల్లక్కను ఉదాహరణగా పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులకు అక్షరాస్యత కార్యక్రమాల ద్వారా చదవడం, రాయడం నేర్పిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 12 లక్షల మంది మహిళలు రాత పరీక్షల్లో పాల్గొన్నట్లు తెలిపారు. బ్యాంకు లావాదేవీలు నిర్వహించుకోవడానికి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడానికి మహిళల్లో అక్షరాస్యత పెంపొందించడం ఎంతో అవసరమన్నారు.రాష్ట్రంలో తొలిసారిగా రక్త మార్పిడి అవసరమయ్యే తలసేమియా బాధితులకు చేయూత పింఛన్లు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సన్న బియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం వంటి సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అండగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు.

గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇతర రహదారులు, గిరిజన గూడేల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చి పనులు చేపడతామని మంత్రి తెలిపారు. మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు ఆర్థికంగా బలోపేతమైతే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, కుటుంబాల అభివృద్ధితో గ్రామాలు ప్రగతి సాధిస్తాయని మంత్రి సీతక్క అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ములుగు జిల్లాలో మొత్తం 4,262 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. మండలాల వారీగా ఏటూరునాగారంలో 485 మందికి, గోవిందరావుపేటలో 497 మందికి, కన్నాయిగూడెంలో 81 మందికి, మల్లంపల్లిలో 219 మందికి, మంగపేటలో 667 మందికి, ములుగులో 390 మందికి, తాడ్వాయిలో 340 మందికి, వెంకటాపూర్‌లో 396 మందికి, వెంకటాపురంలో 515 మందికి, వాజేడులో 470 మందికి, ములుగు మున్సిపాలిటీ పరిధిలో 202 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరైనట్లు వివరించారు. పింఛన్ల కోసం అందిన దరఖాస్తులను ఎంపీడీఓలు పరిశీలించిన అనంతరం డీఆర్డీఓ ఆమోదంతో అర్హులకు పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. నేడు ములుగు, వెంకటాపూర్ మండలాలు, ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 988 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వులను అందజేస్తున్నామని తెలిపారు.అనంతరం మంత్రి దనసరి అనసూయ సీతక్క మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారికి నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఒంటరి మహిళలు, వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులు, నేతన్నలు, గీతన్నలతో పాటు తలసేమియా బాధితులకు సైతం పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ములుగు జిల్లాలో మూడు రోజుల పాటు అన్ని మండలాల్లో పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. సిద్ధిపేట నుంచి మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీ లేని రుణాలు, బీమా సదుపాయాలతో పాటు ‘అమ్మకు అక్షరమాల’ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతను పెంపొందిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో చేరి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ములుగు, వెంకటాపూర్ మండలాల్లో గ్రామాల వారీగా, ములుగు మున్సిపాలిటీ పరిధిలో వార్డుల వారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఆసియా, డీఆర్డీఓ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ సంపత్, షాహిన్, స్థానిక సర్పంచ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మొదటి కార్తీక సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే !!! నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి)నవంబర్ 16 : మొదటి కార్తీక సోమవారం సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని శ్రీనగర్ కాలనీ డివిజన్‌లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తన సతీమణితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల దీక్ష చేపట్టిన స్వాముల కోసం ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి వెంగళరావునగర్ డివిజన్‌లోని టీటీఎచ్ దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం వడ్డించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు..



కోహిర్ మున్సిపాలిటీలో 135 మందికి చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ



జహీరాబాద్, నవంబర్ 16 ప్రజాబలం ప్రతినిధి: కోహిర్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన చేయూత (ఆసరా) పింఛన్ల మంజూరు పత్రాలను 135 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కోహిర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర బలహీన వర్గాలకు సామాజిక భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత పింఛన్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ. హన్నాన్ జావీద్, మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులు, వితంతు లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన పెన్షన్ పత్రాలను అందజేశారు





సనత్ నగర్ (ప్రజా బలం ప్రతినిధి) నవంబర్ 16 :సమాజంలోని వృద్ధులు, మానసిక వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేది పెన్షన్ కార్యక్రమమని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆయన సోమవారం బేగంపేట లోని మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పలువురు మానసిక వికలాంగులు, వితంతు లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన పెన్షన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అవసరాల కోసం ఎవరిపై ఆధారపడకుండా ఆర్థికంగా వారికి అండగా నిలవాలనే ఆలోచనతోనే పెన్షన్ పంపిణీ కార్యక్రమం క్రింద ప్రతినెల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రయివేటు ఉద్యోగాలు చేసే వారి కుటుంబాలలో పెన్షన్ కు అర్హులైన వారిని అనర్హులుగా పేర్కొంటున్నారని అన్నారు. అదేవిధంగా కొందరు దరఖాస్తు దారుల ఇండ్లకు విచారణకు వెళ్ళిన అధికారులు వారి వద్ద కార్లు ఉంటే కూడా అనర్హులు అంటున్నారని విస్మయం వ్యక్తం చేశారు. అధికారులు, ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచించాలని కోరారు. అంతేకాకుండా మానసిక వికలాంగులకు ప్రస్తుతం చెల్లిస్తున్న 4 వేల రూపాయల పెన్షన్ ను 6 వేలకు, వితంతు, వృద్ధుల పెన్షన్ ను 4 వేల రూపాయల కు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. మూడేళ్ళు కావస్తున్నా పెన్షన్ సాయాన్ని నేటి వరకు పెంచలేదని విమర్శించారు. అదేవిధంగా ప్రభుత్వం నూతనంగా మానసిక వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు మాత్రమే పెన్షన్ లు మంజూరు చేసిందని, వృద్ధులకు ఎప్పుడు ఇస్తారని లక్షలాది మంది ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పష్టం చేయాలని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ లు పాండు నాయక్, శ్రీదేవి, ప్రేమ్ కుమార్, మాజీ కార్పొరేటర్ లు నామన శేషుకుమారి, టి. మహేశ్వరి, కుర్మ హేమలత, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, హన్మంతరావు, నాయకులు టి. శ్రీహరి, గందే నాగులు, కె.కిశోర్, శేఖర్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, ఆరీఫ్, అఖిల్, వనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పదంలో వైరా మున్సిపాలిటీ..

- మున్సిపాలిటీ చైర్ పర్సన్ కాపా చంద్రకళ..
- 20వ వార్డ్ లో కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు ఆధ్వర్యంలో
- 10 లక్షల నిధులతో
- రోడ్డు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన..



ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం నవంబర్ 16: అభివృద్ధి పదంలో వైరా మున్సిపాలిటీ అన్ని రంగాల్లో దూసుకుపోతుందని వైరా మున్సిపాలిటీ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ అన్నారు. సోమవారం వైరా మున్సిపాలిటీ, 20వ వార్డ్ లో కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ నిధులు 10 లక్షలతో సూతకాని దేవసహాయం ఇంటి పక్కన రోడ్డు సీసీ రోడ్డు నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం కాపా చంద్రకళ మురళీకృష్ణ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా ప్రతో ఇంటికి వాటర్ ,ప్రతి రోడ్ సీసీ నిర్మాణం ,అలాగే మౌలిక వసతుల కల్పనలో ఎటువంటి జాప్యం లేకుండా జరిగేలా చూస్తామన్నారు. ఎమ్మెల్యే నిధులతో వైరా మున్సిపాలిటీ అభివృద్ధి పధంలో నడుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా టౌన్ ప్రెసిడెంట్ వీరంశెట్టి సీతారాములు, సీనియర్ నాయకులు పొదిల్ల హరినాథ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మున్సిపల్ ఏఈ మాన్య, 7వ వార్డ్ కౌన్సిలర్ ఫణితి సైదులు, వేముల రత్నాకర్, సుతకాని ప్రేమ్ చంద్,రాంగోపాల్,మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, రవితేజ, రవి, హనుమంతురావు, వార్డ్ కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ళ రాము,హుసేన్, బిక్కా, రహీం (పండు), తేజావత్ నాగేశ్వరావు, కృష్ణబాబు, నవీన్ , పృథ్వి, వెంకటేశ్వర్లు, సుమన్, నాగేశ్వరరావు, కృష్ణ, క్రీస్తుమని, రాణి, గారపాటి అశోక్, కాంతారావు, ఆశీర్వాదం, జంపన్న, మంగయ్య, మోషే, సుతకాని అశోక్, లక్కీ, విజయమ్మ, కుమారి, సుజాత, రాణి, జార్జ్ పాల్గొన్నారు.

రాష్ట్ర కౌన్సిల్‌లో తోట రామకృష్ణకు చోటు!

- ఐజేయూ--టీయూడబ్ల్యూజే (హెచ్-143) సభ్యుడిగా ఎన్నిక
- పాల్వంచ జర్నలిస్టుకు రాష్ట్రస్థాయి గుర్తింపు
- జిల్లా జర్నలిస్టుల హర్షం.. అభినందనల వెల్లువ



ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం నవంబర్ 16: ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) అనుబంధ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--హెచ్-143) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా పాల్వంచకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ తోట రామకృష్ణ ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గోర్ల బుచ్చన్న ఈ నెల 15న అధికారిక ప్రకటన విడుదల చేశారు. యూనియన్ అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్ నియమించిన ఎన్నికల అధికారి ప్రకటించిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల జాబితాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి తోట రామకృష్ణకు చోటు లభించింది.ప్రస్తుతం ఆయన టీ న్యూస్ సీనియర్ జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తున్నారు. జిల్లాలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా తోట రామకృష్ణ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా బాధ్యతలు అప్పగించిన యూనియన్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన టీయూడబ్ల్యూజే వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, టీయూడబ్ల్యూజేఏ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినా రాయణ, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మొహ మ్మద్ షఫీ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జర్న లిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం బాధ్యతాయుతంగా పనిచేస్తానని పేర్కొన్నారు. తోట రామకృష్ణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నిక కావడంపై జిల్లా జర్నలిస్టులు, సహచరులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

- మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా







అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 16 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా: సోమవారం అందోల్ మండలం సంగుపేట ఎక్స్ రోడ్ లోని, శ్రీ లక్ష్మీ దేవి గార్డెన్స్ లో నిర్వహించిన, నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో, మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, అందోల్- జోగిపేట, మున్సిపాలిటీ తో పాటు, ఆందోల్, చౌటకూర్, పుల్కల్, వట్టిపల్లి, మండలాలకు చెందిన, నూతన పింఛన్ లబ్ధిదారులకు, మంజూరు ప్రొసీడింగ్స్ ను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 4.50, లక్షల చేయూత పింఛన్ల మంజూరు చేసినట్లు తెలిపారు, సంగారెడ్డిజిల్లాలో18,వేలకుపైగా అందోల్ నియోజకవర్గంలొ 3,వేలకు పైగా నూతన పింఛన్లు మంజూరు అయ్యాయాని, పేర్కొన్నారు,వృద్ధులు, వితంతువులు, దివ్యంగులు, ఒంటరి మహిళలు,కల్లుగీత, చేనేత, కార్మికులకు, చేయూత పింఛన్లు ఆర్థిక భరోసా కల్పిస్తూ గౌరవప్రదమైన జీవితానికి తోడ్పడుతాయని అన్నారు, దేశ చరిత్రలోనె.తొలిసారిగా పేదలకు సన్న బియ్యం పంపిణీ కొత్త రేషన్ కార్డు మంజూరు తో పాటు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని మంత్రి తెలిపారు, స్థలం లేని నిరుపేదలకు కూడా ఇళ్లు మంజూరు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు, ఇలా అనేక రకాల అభివృద్ధి పనుల గురించి మంత్రి స్పష్టం చేశారు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, మాట్లాడుతూ ప్రభుత్వం సమాజంలోని చివరి వ్యక్తి కూడా సంక్షేమ పదాలు అందేలా కృషి చేస్తుందని అన్నారు, జిల్లాలోని ప్రస్తుతం 1,48,562. మంది లబ్ధిదారులకు ప్రతినెల 32,73. కోట్ల పింఛన్లు అందిస్తున్నట్లు వివరించారు, తాజాగా మరో18,591. మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరు చేయగా వీరికి ప్రతినెల 4.24. కోట్ల పెన్షన్ అందించనున్నట్లు తెలిపారు, అందోల్ నియోజకవర్గం లో కొత్తగా3.130, మందికి చేయూత పింఛన్లు మంజూరైనట్లు పేర్కొన్నారు, ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, ఆర్డీవో రమేష్ బాబు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జగదీష్, (డిఆర్ డిఎ) ఏపీడి సూర్యారావు మున్సిపల్ కమిషనర్ , అందోల్,చౌట్కూర్, పుల్కల్,వట్టిపల్లి, మండలల తాసిల్దార్ లు,, ఎంపీడీవోలు, గ్రామ సర్పంచులు, ఇతర ప్రజా ప్రతిని ధులు, అధికారులు, నూతన పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా డిఎస్. నాగేశ్వరరావు

- ఐదవ సారి ఏకగ్రీవ ఎన్నిక
- ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం
- ఉపాధ్యాయులకు అండగా ఉంటా:డిఎస్.నాగేశ్వరరావు



ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం నవంబర్ 16: ముదిగొండ మండల కేంద్రంలో ఈనెల 15,16 తేదీలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్)ఖమ్మం జిల్లా ఏడవ జిల్లా మహాసభల్లో జిల్లా కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల టీఎస్ యుటిఎఫ్ ఏన్కూరు మండల కమిటీ హర్షం వ్యక్తం చేసింది.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సంఘ ఎన్నికల్లో వరుసగా ఐదవ సారి జిల్లా కార్యదర్శిగా ఎన్నిక కావటం ఆయన నిబద్ధతకు,అంకిత భావానికి నిదర్శనమని పేర్కొంది.గతంలో జిల్లా కార్యదర్శిగా పనిచేసిన కాలంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి,నిరంతర ఉద్యమాలు, ఉపాధ్యాయులకు అందించిన సర్వీసు అభినందనీయమని ఏన్కూరు మండల కమిటీ, ఉపాధ్యాయులు ప్రశంసించారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఐదవసారి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం తనకు ఎంతో సంతోషంతో పాటు, మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. రాబోయే కాలంలో ప్రభుత్వ విద్యారంగంపై ప్రభుత్వ వైఖరిని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యాయుల హక్కుల సాధనకు మరింత బలంగా పోరాడుతానని తెలిపారు.పెండింగ్లో ఉన్న డిఏలు,రెండవ పిఆర్సి సాధన కోసం ఉద్యమాలను ఉధృతం చేయడంతో పాటు సిఆర్టిలు,కేజీబీవీలు, గురుకులాలు, యుఆర్ఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణతో కృషి చేస్తానని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులు, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం,గిరిజన సంక్షేమ శాఖలో పండిట్స్,పిఈటి పోస్టుల అప్గ్రేడేషన్ ద్వారా పదోన్నతుల కల్పన, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు అవసరమైన ఉపాధ్యాయ పోస్టుల మంజూరు వంటి కీలక అంశాల సాధన కోసం నిరంతరం పోరాడుతానని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు ఎవరు ఒంటరి వారు కాదని, సంఘం అండగా ఉంటుందని, ప్రతి ఉపాధ్యాయుల సమస్య నా సమస్యగానే భావిస్తానని, సమస్య ఏదైనా అది న్యాయమైనదైతే పరిష్కారం కోసం నా గొంతు వినిపిస్తానని, సంఘం చేపట్టే ప్రతి ఉద్యమంలో ముందుండి పని చేస్తానని, ఉపాధ్యాయులకు అండగా ఉంటూ,వారి హక్కుల సాధన కోసం నా వంతు కృషి చేయటమే నా ప్రధాన లక్ష్యమని, నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట ్టకుంటూ, పదవిని బాధ్యతగా భావించి పనిచేస్తానని పేర్కొన్నారు .ఈ సందర్భంగా ఏన్కూరు మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు బి.రామ్ చంద్, మూడ్. పుల్లయ్య ఉపాధ్యక్షులు శంకరరావు, శ్రీదేవి, కోశాధికారి నరసింహారావు మండల కమిటీ తర ఫున జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావుకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే మూల పోచారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగరాజు, ఉపాధ్యాయ సిబ్బంది బి.శోభన్ బి.సింగ్య బి.సక్రాం బి. రవి,పి. రమేష్,బి.వసంత దేవి,వె ంకటం మణ, చందర్రావు,డి.ఉషశ్రీ, నాలుగో తరగతి ఉద్యోగులు, బంధుమిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో పల్లెల అభివృద్ధికి రూ.4.36 కోట్లు



- వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్ (వీబీ--జీ రామ్ జీ) పథకం కింద నిధుల మంజూరు
- 37 అభివృద్ధి పనులకు కేటాయింపు

ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం నవంబర్ 16: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మరో ముందడుగు పడింది. వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్ (వీబీ--జీ రామ్ జీ) పథకం కింద రూ.4.36 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 37 అభివృద్ధి పనులకు ఈ నిధులు కేటాయించారు.

ఇవీ చేపట్టనున్న పనులు..

మంజూరైన నిధుల్లో రూ.2.60 కోట్లతో 13 గ్రామ పంచాయతీ భవనాలు, రూ.36 లక్షలతో మూడు అంగన్ వాడీ భవనాలు నిర్మించనున్నారు. మరో రూ.1.40 కోట్లతో గ్రామ పంచాయతీలు, పాఠశాలలకు సంబంధించి 21 ప్రహరీల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పనులు పూర్తయితే గ్రామాల్లో పాలనాపరమైన వసతులు మెరుగుపడటంతో పాటు అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూరనున్నాయి.ఎంపీకి సర్పంచుల కృతజ్ఞతలురూ.4.36 కోట్ల నిధులు మంజూరు చేయించడం పట్ల గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని కలిసి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

పరీక్ష ముగిసిన 3 వారాల్లోపే ఫైనల్ రిజల్ట్స్ - టీజీపీఎస్సీ నియామకాల్లో కొత్త సంస్కరణలు

హైదరాబాద్ :టీజీపీఎస్సీ నియామక ప్రక్రియలో కొత్త సంస్కరణలను అమలు చేస్తోంది. కంప్యూటర్ ఆధారిత నియామక పరీక్షలు (సీబీఆర్?టీ) ముగిసిన మూడు వారాల్లోపే తుది ఫలితాలను విడుదల చేస్తోంది. నోటిఫికేషన్ జారీ చేసినప్పటి నుంచి తుది నియామకాలు పూర్తయ్యే వరకు మొత్తం నియామక ప్రక్రియను గరిష్ఠంగా 6 నెలల్లోపు పూర్తి చేసేలా కమిషన్ ప్రణాళికాబద్ధంగా పని చేస్తోంది. నోటిఫికేషన్ వెలువడిన తర్వాత దరఖాస్తులు సమర్పించడానికి అభ్యర్థులకు ఒక నెల సమయం ఇస్తారు. పరీక్ష సన్నద్ధత కోసం రెండు నెలల సమయం కేటాయిస్తారు. పరీక్షా తేదీలను ప్రకటించిన 25 రోజుల్లోపు సీబీఆర్?టీ పరీక్షను నిర్వహిస్తారు.ఇక నుంచి పరీక్షలకు ఇదే పద్ధతిఇప్పటికే తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), రోడ్లు భవనాల శాఖలో చేపట్టిన నియామకాలకు ఈ విధానాన్ని విజయవంతంగా అమలు చేశారు. పీసీబీలో అసిస్టెంట్ సైంటిస్ట్ (ఎనలిస్ట్ గ్రేడ్-2) పోస్టుల కోసం గత నెల 24న సీబీఆర్?టీ పరీక్ష ముగిసింది. కేవలం మూడు వారాల్లోపే ప్రాథమిక కీ విడుదల చేసి, ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి చేసి తుది ఎంపిక జాబితాను ప్రకటించారు. భవిష్యత్తులో నిర్వహించే అన్ని పరీక్షలకు ఇదే విధానాన్ని అనుసరిస్తామని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు.ఎలాంటి వివాదాలు తలెత్తకుండా తగు జాగ్రత్తలుఒకే దశలో పరీక్షలు ఉండే నియామక ప్రక్రియలను మూడు నెలల్లోపు, రెండు దశల్లో పరీక్షలు ఉండే ప్రక్రియలను ఆరు నెలల్లోపు పూర్తి చేయాలనేది కమిషన్ లక్ష్యం. పరీక్ష ముగిసిన వెంటనే సమగ్రమైన ప్రాథమిక సమాధానాల కీని విడుదల చేస్తారు. ప్రక్రియలో ఎటువంటి వివాదాలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. పరీక్షలు కంప్యూటర్ ఆధారితం (సీబీఆర్?టీ) కావడంతో ఫలితాలను ప్రకటించే ప్రక్రియ మరింత సులభతరం, వేగవంతం అయ్యింది.అంతేకాకుండా అందుబాటులో ఉన్న ఖాళీల సంఖ్యకు అనుగుణంగా నిర్దిష్ట సంఖ్యలో అభ్యర్థులను ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు పిలుస్తారు. పీసీబీ ఎనలిస్టు గ్రేడ్-2 పోస్టులకు ఈ నెల 12, 13 తేదీల్లో ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి కాగా, 14వ తేదీన తుది ఎంపిక జాబితాను విడుదల చేశారు. ఈ జాబితా సంబంధిత శాఖలకు చేరిన తర్వాత నియామక ఉత్తర్వులు జారీ చేశారు.పీసీబీలో అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులకు సంబంధించి అక్టోబర్ 26న పరీక్ష నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు ఈ నెల 18, 19 తేదీల్లో ధ్రువీకరణ పత్రాల పరిశీలన జరుగుతుంది. ఆ తర్వాత రెండు మూడు రోజుల్లోనే తుది ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది. ఈ నెల 6, 7 తేదీలలో కంప్యూటర్ ఆధారిత నియామక పరీక్ష (సీబీఆర్?టీ) నిర్వహించిన ఏఈఈ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్) పోస్టులకు సంబంధించి ప్రాథమిక సమాధానాల కీ విడుదల అయ్యింది. ఈ కీపై అభ్యంతరాలను తెలియజేయడానికి ఈ నెల 17వ తేదీని గడువుగా నిర్ణయించారు. ఆ తర్వాత ఎంపికైన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి చేసి, ఈ నెలాఖరులోగా తుది జాబితాను విడుదల చేసే అవకాశం ఉంది.

మొయినాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారిణిపై ఏసీబీ దాడులు.. అక్రమాస్తుల గుర్తింపు



హైదరాబాద్ :ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో మోయినాబాద్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి గుండు వాణిపై ఏసీబీ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సోమవారం హైదరాబాద్, మహబూబ్‌నగర్ సహా పలు ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఆమెకు సంబంధించిన నివాసం, బంధువుల ఇళ్లు, ఇతర ప్రాంతాలు కలిపి మొత్తం 10 చోట్ల సోదాలు నిర్వహిస్తున్నారు.రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. స్థిర, చరాస్తులు, బ్యాంకు ఖాతాలు, ఆర్థిక లావాదేవీలు, ఆదాయ మార్గాలు, ఆస్తుల సమీకరణ వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఆదాయ వనరులకు మించి భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు వాణిపై ఆరోపణలు ఉన్నాయి.సెప్టెంబర్ 30న లంచం కేసులో ఆమె ఏసీబీకి పట్టుబడిన ఘటన ఈ దర్యాప్తునకు కారణమైంది. అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు రూ.75 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆమె తరఫున ఆ మొత్తాన్ని స్వీకరిస్తుండగా మోయినాబాద్ మున్సిపల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న యాలమోని సుదర్శన్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆయన వద్ద నుంచి రూ.75 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు తర్వాత వాణిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసి తాజా సోదాలు చేపట్టారు.

హైదరాబాద్‌లో మెడికల్ షాపులోకి దూసుకెళ్లిన కొత్త కారు

హైదరాబాద్:హైదరాబాద్‌లోని రాంనగర్ ప్రాంతంలో సోమవారం ఉదయం ఓ కారు తీవ్ర బీభత్సం సృష్టించింది. కొత్తగా కొనుగోలు చేసిన కారు అదుపుతప్పి రోడ్డుపై ఉన్న వాహనాలను, కూరగాయల బండిని ఢీకొడుతూ సమీపంలోని ఓ మెడికల్ షాపులోకి దూసుకెళ్లింది. ఈ ఊహించని ప్రమాదంలో కూరగాయలు విక్రయించుకునే ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికుల కథనం ప్రకారం.. రాంనగర్ కమాన్ వైపు నుంచి స్థానిక దేవాలయం వైపు వెళుతున్న కొత్త కారు ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయింది. అతివేగంతో ముందుకు దూసుకొచ్చిన ఆ వాహనం, తొలుత రోడ్డు పక్కన నిలిపి ఉంచిన పలు ద్విచక్ర వాహనాలను బలంగా ఢీకొట్టింది.



అనంతరం సమీపంలోని కూరగాయల బండిపైకి దూసుకెళ్లి, చివరకు పక్కనే ఉన్న ఓ మెడికల్ షాపులోకి చొచ్చుకెళ్లి ఆగింది.ప్రమాదం జరిగిన సమయంలో మెడికల్ షాపు మూసి ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. లోపల ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పినప్పటికీ, కూరగాయల బండి వద్ద వ్యాపారం చేసుకుంటున్న మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు.సమాచారం అందుకున్న వెంటనే ముషీరాబాద్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడానికి గల అసలు కారణాలు ఏమిటనే దానిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి అతివేగమా, సాంకేతిక లోపమా లేక డ్రైవింగ్ వైఫల్యమా అనే కోణాల్లో విచారణ జరుపుతున్నారు.

'వాయిస్ శాంపిల్ ఇవ్వాల్సిందే' - పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

హైదరాబాద్ :బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. వాయిస్ శాంపిల్ ఇవ్వాలని సీఐడీ అధికారులు జారీ చేసిన నోటీసును సవాల్ చేస్తూ పాడి కౌశిక్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్?ను హైకోర్టు కొట్టివేసింది.హుజూరాబాద్ పీఎస్?లలో కేసులు నమోదుఈ ఏడాది జనవరి నెలలో సమ్మక్క జాతరకు వెళ్తున్న క్రమంలో కరీంనగర్ జిల్లా వీణవంక వద్ద పోలీసులు పాడి కౌశిక్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హుజూరాబాద్?కు తరలించారు. ఈ నేపథ్యంలో పోలీసుల తీరుకు నిరసనగా కౌశిక్ రెడ్డి హుజూరాబాద్?లో రోడ్డుపై బైఠాయించారు. ఈ క్రమంలో కరీంనగర్ ఎస్పీని ధూషించడంతో పాటు పోలీసు అధికారుల విధులకు ఆటంకం కలిగించారనే ఫిర్యాదు మేరకు పాడి కౌశిక్ రెడ్డిపై వీణవంకతో పాటు హుజూరాబాద్ పీఎస్?లలో వేర్వేరుగా కేసులు నమోదయ్యాయి. పాడి కౌశిక్ రెడ్డిపై నమోదైన ఈ రెండు కేసులను పోలీసు అధికారులు సీఐడీకి బదిలీ చేశారు.వాయిస్ శాంపిల్స్ ఇవ్వాల్సిందేనని తీర్పుఈ కేసు దర్యాప్తులో భాగంగా సీఐడీ అధికారులు వాయిస్ శాంపిల్స్ ఇవ్వాలని పాడి కౌశిక్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులను సవాల్ చేస్తూ



కరీంనగర్ కోర్టులో కౌశిక్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. విచారణ నిర్వహించిన కరీంనగర్ కోర్టు వాయిస్ శాంపిల్స్ ఇవ్వాల్సిందేనని కౌశిక్ రెడ్డికి తేల్చి చెప్పింది. కింది కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ కక్షల కారణంగా నమోదైన కేసులో భాగంగా సీఐడీ అధికారులు వేధిస్తున్నారని కౌశిక్ రెడ్డి తరఫు న్యాయవాది వాదించారు.కరీంనగర్ కోర్టు ఉత్తర్వులను సమర్థించిన హైకోర్టుఎస్పీని దూషించిన క్రమంలో సీఐడీ అధికారులు దర్యాప్తులో భాగంగా చట్ట ప్రకారం వాయిస్ శాంపిల్స్ సేకరిస్తున్నారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావు కోర్టులో వాదించారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో తెలంగాణ హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. కరీంనగర్ కోర్టు ఉత్తర్వులను సమర్థిస్తూ హైకోర్టు నేడు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాడి కౌశిక్ రెడ్డి తన వాయిస్ శాంపిల్స్?ను సీఐడీ అధికారులకు ఇవ్వాల్సి ఉంటుంది.


తెలంగాణ పదో తరగతి విద్యార్థులకు ఊరట.. పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

హైదరాబాద్ :తెలంగాణలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు (ఎస్-ఎస్‌సీ 2027) రాయబోయే విద్యార్థులకు పాఠశాల విద్యాశాఖ కీలక సమాచారం అందించింది. పరీక్ష ఫీజు చెల్లింపు గడువును పొడిగిస్తూ, సవరించిన నూతన షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేసింది. ఫీజు చెల్లింపు ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం.. ఎలాంటి ఆలస్య రుసుము (లేట్ ఫీజు) లేకుండా నవంబర్ 26 వరకు పరీక్ష ఫీజును చెల్లించవచ్చు. ఆ గడువు ముగిసిన తర్వాత రూ.50 ఆలస్య రుసుముతో డిసెంబర్ 8 వరకు అవకాశం కల్పించారు. రూ.200 అపరాధ రుసుముతో డిసెంబర్ 10 నుంచి డిసెంబర్ 21 వరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబర్ 23 నుంచి జనవరి 4 వరకు ఫీజు చెల్లించేందుకు వెసులుబాటు కల్పించారు.ఫీజుల వివరాలను పరిశీలిస్తే.. రెగ్యులర్ విద్యార్థులు



మూడు లేదా అంతకంటే ఎక్కువ సబ్జెక్టులు రాసేందుకు రూ.125 ఫీజుగా నిర్ణయించారు. మూడు సబ్జెక్టుల వరకు మాత్రమే రాసేవారు రూ.110 చెల్లించాల్సి ఉంటుంది. ఒకేషనల్ కోర్సు విద్యార్థులు రెగ్యులర్ ఫీజుకు అదనంగా మరో రూ.60 చెల్లించాలి. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులకు పరీక్ష ఫీజు నుంచి పూర్తి మినహాయింపు ఇచ్చారు.పరీక్ష ఫీజు చెల్లింపు విధానంపై విద్యాశాఖ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఫీజు మొత్తాన్ని అధికారిక వెబ్‌సైట్ ద్వారా కేవలం ఆన్‌లైన్ పద్ధతిలోనే పాఠశాల లాగిన్ ఉపయోగించి చెల్లించాల్సి ఉంటుంది. మాన్యువల్ ఐఎఫ్ఎంఎస్ () చలాన్లు లేదా బ్యాంకుల ద్వారా నేరుగా తీసే ఫిజికల్ చలాన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించబోమని స్పష్టం చేసింది. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల వివరాలను పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు సూచించారు.

భారీ డిస్కౌంట్లు ఇస్తామంటే నమ్మొద్దు: టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో



హైదరాబాద్, నవంబర్ 11: రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరికలు జారీ చేసింది. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సైబర్ నేరగాళ్లు ముఖ్యంగా నకిలీ ఆన్‌లైన్ ప్రకటనలు, క్రెడిట్, డెబిట్ కార్డుల పేరుతో ఎక్కువగా మోసాలకు పాల్పడుతున్నారని.. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలంటూ సైబర్ సెక్యూరిటీ బ్యూరో.. ప్రజలకు పబ్లిక్ అడ్వైజరీ జారీ చేసింది. సోషల్ మీడియాలో నకిలీ ప్రకటనల పేరుతో.. వల పన్ని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. ఇందుకు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లను వినియోగిస్తున్నట్లు గుర్తించామన్నారు. ముందుగా.. బ్రాండెడ్ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, దుస్తులపై భారీ డిస్కౌంట్లంటూ ప్రకటనలు ఇచ్చి.. అనంతరం డిజిటల్ వాలెట్లు, బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ల ద్వారా డబ్బులు వసూలు చేస్తారని.. ఆ తర్వాత నకిలీ ఆర్డర్ కన్ఫర్మేషన్ పంపి డెలివరీ ఆలస్యమంటూ..డబ్బులు తీసుకున్న తర్వాత బాధితుల ఫోన్ నంబర్లు బ్లాక్ చేయడంతో పాటు.. నకిలీ వెబ్‌సైట్లను కూడా మాయం చేస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ మేరకు వస్తువులు అందకపోవడంతో బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు.

ఓటుకు వెయ్యి, ఉచిత ప్రయాణం!.. హైదరాబాద్ వాసులకు ఏపీ పంచాయతీ నేతల ఆఫర్లు

హైదరాబాద్ :

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి తారస్థాయికి చేరుకుంది. స్థానిక పోరులో గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు.. ఇప్పుడు హైదరాబాద్‌లో స్థిరపడిన ఆంధ్రా ఓటర్లపై దృష్టి సారించాయి. ఓటు వేసేందుకు వారిని సొంత గ్రామాలకు రప్పించేందుకు నగదు, ఉచిత ప్రయాణం వంటి ప్రలోభాలను ఎరగా వేస్తూ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి.రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం, ఏపీలో పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో



జరగనున్నాయి. నవంబర్ 26, 29, డిసెంబర్ 2 తేదీల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13,000 సర్పంచ్, 1.32 లక్షల వార్డు సభ్యుల స్థానాలకు ఈ ఎన్నికలు జరుగుతుండగా, మొత్తం 2.61 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. తొలి విడత నామినేషన్ల గడువు నవంబర్ 17తో ముగియనుండటంతో ప్రచారం మరింత హోరాహోరీగా మారనుంది.ఈ నేపథ్యంలో, హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, అమీర్‌పేట, మియాపూర్, బేగంపేట వంటి ప్రాంతాల్లో ఆంధ్రా ఓటర్లు అధికంగా నివసించే చోట్ల అభ్యర్థులు, వారి అనుచరులు విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఓటర్ల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, పోలింగ్ రోజున తప్పనిసరిగా గ్రామానికి వచ్చి ఓటు వేయాలని కోరుతున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఓ సర్పంచ్ అభ్యర్థి, తన గ్రామానికి చెందిన ఓటర్లకు ఓటుకు రూ.1,000 చొప్పున (ఒక కుటుంబంలో ఐదు ఓట్లు ఉంటే రూ.5,000), ప్రయాణ ఖర్చులు అదనంగా ఇస్తానని ఆఫర్ చేసినట్లు సమాచారం.

హైదరాబాద్‌లో ఆటోల సమ్మె.. నవంబర్ 30న బంద్‌కు పిలుపు

హైదరాబాద్ :కొత్త మీటర్ చార్జీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ గ్రీన్ క్యాబ్‌లు, బైక్ ట్యాక్సీలను నిషేధించాలని ఆటో సంఘాల పట్టు 15 రోజుల్లో డిమాండ్లు నెరవేర్చకపోతే బంద్ ఖాయమని హెచ్చరిక రవాణా శాఖ మంత్రి రాజీనామా చేయాలని జేఏసీ డిమాండ్ హైదరాబాద్ లో నవంబర్ 30న ఆటోల బంద్‌కు మహాత్మా గాంధీ తెలంగాణ ఆటో డ్రైవర్స్ జేఏసీ పిలుపునిచ్చింది. పెంచిన ఆటో మీటర్ చార్జీలను వెంటనే అమలు చేయాలని, గ్రీన్ క్యాబ్‌లను నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఈ సమ్మెకు దిగుతున్నట్లు ప్రకటించింది. 15 రోజుల్లో తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకపోతే బంద్ ఖాయమని, అప్పటికీ స్పందించకపోతే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తన పదవికి రాజీనామా చేయాలని హెచ్చరించింది.హైదర్‌గూడలో నేడు ఏర్పాటు



చేసిన మీడియా సమావేశంలో జేఏసీ కన్వీనర్ మహమ్మద్ అమానుల్లా ఖాన్ మాట్లాడారు. ప్రభుత్వం గ్రీన్ క్యాబ్‌లకు అనుమతి ఇవ్వడం వల్ల ఆటో, ట్యాక్సీ డ్రైవర్ల ఉపాధి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రీన్ క్యాబ్‌లను తక్షణమే నిషేధించడంతో పాటు బెంగళూరులో మాదిరిగా నగరంలో బైక్ ట్యాక్సీలను రద్దు చేయాలని కోరారు.ఆటో డ్రైవర్లకు గతంలో హామీ ఇచ్చిన ప్రకారం, ఏడాదికి రూ. 12,000 చొప్పున మొత్తం రూ. 36,000 బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇటీవల దుండగుల దాడిలో మరణించిన ఆటో డ్రైవర్ మహమ్మద్ ముకరం కుటుంబానికి ప్రభుత్వం రూ. 10 లక్షల పరిహారం అందించాలని కోరారు.ఇటీవల ప్రభుత్వం ఆటో కనీస చార్జీని 1.6 కిలోమీటర్లకు రూ. 30గా, ఆ తర్వాత ప్రతి కిలోమీటర్‌కు రూ. 14గా నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే, ఈ చార్జీలు ఇంకా అమలులోకి రాకపోవడంతో డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాబలం

నందికొట్కూరులో మరో 30-40 ఏళ్లు టీడీపీదే అధికారం:



నంద్యాల, నవంబర్ 16: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. (సోమవారం) నందికొట్కూరు మున్సిపాలిటీ 29, 30వ వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలతో ఎంపీ సమావేశమయ్యారు. నందికొట్కూరులో గత ఎన్నికల్లో టీడీపీ ఓటమికి గల కారణాలపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. రాయలసీమను రత్నాల సీమగా మారుస్తున్నామని తెలిపారు. రాబోయే 30-40 ఏళ్ల పాటు నందికొట్కూరులో టీడీపీ జెండానే ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. బయటి నుంచి వచ్చి పెత్తనం చేస్తే కార్యకర్తలు చూస్తూ ఊరుకోరంటూ ఎంపీ వ్యాఖ్యానించారు. ?పార్టీ కోసం కష్టపడతామని.. ఎవరికీ తలవంచే ప్రసక్తే లేదని ఎంపీ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు. ఈరోజు నందికొట్కూరులో ఎంపీ పర్యటించారు. ఈ సందర్భంగా ?హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జమ్మి చెట్టు వద్ద నూతన శివాలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి, అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ శబరి హామీ ఇచ్చారు.

రాష్ట్రానికి 'అక్వాన్' ముప్పు - విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి ఆదేశం

అమరావతి:అర్నబ్, మురసు తుపానుల నుంచి ఇంకా కోలు కోకముందే తాజాగా మరో తుపాను రాష్ట్ర ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోం ది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం, తీవ్ర వాయుగుండంగా బలపడింది. ఇది రాష్ట్రంపై భారీగా ప్రభావం చూపనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ తుపాను తీవ్రత వల్ల విద్యుత్ శాఖకు ఎక్కువ నష్టం వాటిల్లే అవకాశం ఉంది. దీంతో విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష నిర్వహించారు.అక్వాన్ తుపాను ముప్పును ఎదుర్కొనేందుకు విద్యుత్ శాఖ యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. తుపాను తీవ్రతతో విద్యుత్ శాఖకు భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని హెచ్చరించారు. అర్నాబ్, మురసు తుపానుల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు కూలినా, సరఫరాకు అంతరాయం కలిగినా యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని స్పష్టం చేశారు.తగినంత సిబ్బందిని అందుబాటులో ఉంచి నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించారు. శాఖాపరమైన నిర్లక్ష్యంతో ఎలాంటి నష్టం జరగడానికి వీల్లేదని



తేల్చిచెప్పారు. ఎక్కడా ప్రాణనష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేసినా, అంతరాయం ఏర్పడినా ప్రజలకు ముందుగానే సమాచారం ఇవ్వాలని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.తీవ్ర వాయుగుండంగా 'అక్వాన్' : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం, తీవ్ర వాయుగుండంగా బలపడింది. ఆగ్నేయ, ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో ఇది కేంద్రీకృతమై ఉంది. గడిచిన 6 గంటల్లో గంటకు 8 కి.మీ వేగంతో కదిలినట్లు వాతావరణశాఖ తెలిపింది. ప్రస్తుతం ఇది అండమాన్‌కు 640 కి.మీ. చెన్నైకు 760 కి.మీ, విశాఖకు 870 కి.మీ, గోపాల్‌పూర్‌కు 980 కి.మీ దూరంలో కేంద్రీకృతమైనట్లు వెల్లడించింది.ప్రజలు, రైతులకు ముందస్తు జాగ్రత్తలు : దక్షిణ మధ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో నేడు (సోమవారం) సాయంత్రానికి తుపానుగా బలపడే అవకాశముందని తెలిపింది. మంగళవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్రతుపానుగా మారే వీలుందని పేర్కొంది. ఆ తదుపరి 48 గంటల్లో కోస్తాంధ్ర తీర ప్రాంతానికి చేరుకునే అవకాశముందని వెల్లడించింది. ఆగ్నేయ, ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో ఇది కేంద్రీకృతమై ఉంది. గడిచిన 6 గంటల్లో గంటకు 8 కి.మీ వేగంతో కదిలినట్లు వాతావరణశాఖ తెలిపింది. ప్రస్తుతం ఇది అండమాన్‌కు 640 కి.మీ. చెన్నైకు 760 కి.మీ, దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో గురు, శుక్రవారాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ తుపానుకు ఇరాన్ 'అక్వాన్'గా నామకరణం చేసింది. ప్రజలు, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్‌జైన్ సూచించారు.

ఏపీలో రెండో విడత పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల - 29న పోలింగ్

అమరావతి: ఏపీలో రెండో విడత పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం తాజాగా విడుదల చేసింది. నవంబర్ 18 నుంచి 20 వరకు నామినేషన్ల స్వీకరణ, నవంబర్ 21న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నవంబర్ 22న తిరస్కరించిన నామినేషన్లపై అప్పీళ్లకు అవకాశం కల్పించిన ఎస్?ఈసీ నవంబర్ 23న ఆ అప్పీళ్లను పరిష్కరిస్తుంది. నవంబర్ 24 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించింది.నవంబర్ 24 మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నారు. నవంబర్ 29 ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ ఉంటుంది. అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుంది. నవంబర్ 30న అవసరమైన ప్రాంతాల్లో రీపోలింగ్ నిర్వహిస్తారు. అనంతరం ఫలితాలను ప్రకటిస్తారు.

రెండో విడత ఎన్నికల షెడ్యూల్ ఇలా..

నవంబర్ 18 నుంచి 20 వరకు నామినేషన్ల స్వీకరణ

నవంబర్ 21 ఉదయం 8 నుంచి నామినేషన్ల పరిశీలన

నవంబర్ 22 సా. 5 వరకు తిరస్కరించిన నామినేషన్లపై అప్పీళ్లకు అవకాశం నవంబర్ 23న నామినేషన్ల అప్పీళ్ల పరిష్కారం

నవంబర్ 24 మ.3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం నవంబర్ 24 మ.3 తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటన నవంబర్ 29 ఉ.7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నవంబర్ 29 మధ్యాహ్నం 2 గంటల



నుంచి ఓట్ల లెక్కింపు నవంబర్ 30న అవసరమైన ప్రాంతాల్లో రీపోలింగ్, అనంతరం ఫలితాల ప్రకటనటమూడు దశల్లో పోలింగ్ : రాష్ట్రంలో 13,171 పంచాయతీలకు మూడు దశల్లో పోలింగ్ నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 26, 29, డిసెంబరు 2న మూడు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. ఇప్పటికే తొలి విడత పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈనెల 17న సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నా రు. నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 21 తుదిగడువు. ఈనెల 26న పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. రీపోలింగ్ అవసరమైతే ఈనెల 27న నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది.చిటికెలో పంచాయతీ ఎన్నికల సమాచారం : రాష్ట్రంలో మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏ ఊరిలో ఎప్పుడు పోలింగ్ జరుగుతుందో తెలుసుకునేందుకు ప్రభుత్వం స్వర్ణ పంనుంచి ఓట్ల లెక్కింపు నవంబర్ 30న అవసరమైన ప్రాంతాల్లో చాయతీ పోర్టల్ వివరాలు పొందుపరిచింది. మొబైల్ ఫోన్‌లో ఈ సైట్ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చు. జిల్లా, మండలం, పంచాయతీని ఎంపిక చేసి సెర్చ్ చేయగానే గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూలు వివరాలు వస్తాయి. ఆస్తి పన్నుతో పాటు వివిధ రుసుముల వసూళ్ల కోసం ప్రారంభించిన స్వర్ణ పంచాయతీ పోర్టల్ ఇప్పటికే బాగా ప్రాచుర్యం పొందింది.


శ్రీకాళహస్తిలో గంజాయి స్వాధీనం.. ఒకరి అరెస్ట్



తిరుపతి, నవంబర్ 11: జిల్లాలోని శ్రీకాళహస్తి ప్రాంతంలో గంజాయి అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తిని రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు అక్కుర్తి రైల్వే గేటు సమీపంలో తనిఖీలు నిర్వహించి.. అనుమానాస్పదంగా ఉన్న బర్రి మోహన్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి అక్రమంగా విక్రయించేందుకు తీసుకొచ్చిన 1,100 గ్రాముల గంజాయితో పాటు ఒక బైక్, సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని విచారించగా, ఒడిశా రాష్ట్రం నుంచి గంజాయిని తీసుకొచ్చి స్థానికంగా విక్రయిస్తున్నట్లు వెల్లడించినట్లు సమాచారం. గంజాయి అక్రమ రవాణా, విక్రయాల వెనుక మరెవరైనా ఉన్నారా? ఈ వ్యవహారంలో ఇతర వ్యక్తుల ప్రమేయం ఉందా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసులు స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి నిల్వలు.. అక్రమ విక్రయాలు లేదా రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే ప్రజలు నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం ఉంటే వెంటనే డయల్ 112కు ఫోన్ చేసి పోలీసులకు సహకరించాలని కోరారు.

విదేశీ ఉద్యోగాల పేరుతో మోసం.. ఏజెంట్‌పై పీడీ యాక్ట్ నమోదు

విశాఖపట్నం, కంబోడియా, మయన్మార్ దేశాలకు నిరుద్యోగ యువతను తరలించి సైబర్ నేరాలకు పాల్పడుతున్న ప్రధాన ఏజెంట్ చుక్క రాజేశ్ వినయ్ కుమార్‌పై విశాఖపట్నం పోలీసులు పీడీ (గ్రూ) యాక్ట్ నమోదు చేశారు. తక్కువ చదువుకున్నా పర్లేదంటూ, ఏసీ రూముల్లో లక్షల్లో జీతమంటూ ఆశచూపించి అమాయకులను ఏజెంట్ మోసం చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. గాజువాక కేంద్రంగా ఇన్‌స్టిట్యూట్ నడుపుతున్న రాజేశ్ పలువురు నిరుద్యోగులను విదేశాలకు పంపి మోసం చేసినట్లుగా పోలీసులు నిర్ధారించారు.కంబోడియా, బ్యాంకాక్ వెళ్లిన యువకులతో ఇండియాకు వ్యతిరేకంగా సైబర్ స్కామ్స్ చేయిస్తూ అక్కడ తీవ్ర వేధింపులకు గురిచేశారని బాధితులు పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. నిరుద్యోగుల నుంచి నగదు, ఫోన్‌పే ద్వారా డబ్బులు వసూలు చేసి ఫ్లైట్ టికెట్లు, ఈ-వీసాలను ఏజెంట్ రాజేశ్ ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడ ఉండే విదేశీ ఏజెంట్లకు ఇక్కడి నిరుద్యోగులను అమ్ముకుంటున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు.చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై తమకు ఫిర్యాదు చేయాలని విశాఖపట్నం పోలీసులు పేర్కొన్నారు.



16 రకాలు, 9 టన్నులు - తిరుమలలో వైభవంగా పుష్పాల ఊరేగింపు

తిరుపతి:కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి ఆలయంలో కార్తిక మాసం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని నిర్వహించే పుష్పయాగానికి అవసరమైన పుష్పాల ఊరేగింపు (సోమవారం) ఘనంగా జరిగింది. తిరుమలలోని కల్యాణవేదిక వద్ద గల ఉద్యాన విభాగంలో పుష్పాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్.వెంకయ్య చౌదరి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్, ఉద్యాన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, సిబ్బంది, శ్రీవారి సేవకులతో కలిసి పుష్పాలను ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వరకు తీసుకెళ్లారు.దోష నివారణకు పుష్పయాగం : అనంతరం టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ, శ్రీవారి బ్రహ్మో త్సవాల్లో తెలియక ఏమైనా దోషాలు జరిగి ఉంటే ఆ దోష



నివారణకు బ్రహ్మోత్సవాల తర్వాత వచ్చే కార్తిక మాసంలో శ్రీవారి జన్మనక్షత్రమైన శ్రవణా నక్షత్రం రోజున పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. లోక కల్యాణార్థం 15వ శతాబ్దం నుంచి పుష్పయాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ తరువాత నిలిచిపోయిన ఈ మహోత్సవాన్ని 1980 నుంచి టీటీడీ పునరుద్ధరించి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పుష్పయాగం కోసం 16 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలను వినియో గిస్తామన్నారు. తమిళనాడు నుంచి ఐదు టన్నులు, కర్ణాటక నుంచి రెండు టన్నులు, ఆంధ్రప్రదేశ్ నుంచి రెండు టన్నులు కలిపి మొత్తం 9 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందిం చారని ఈవో తెలిపారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ : శ్రీవారి ఆలయంలో పుష్పయాగం సందర్భంగా ఉదయం 9 నుంచి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రా లతో వేదుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీమలయ ప్పస్వామి వారు భక్తులకు దర్శనమిస్తారు. ఈ కారణంగా ఆర్జితసేవలైన కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవాన్ని టీటీడీ రద్దు చేసింది.పుష్పయాగానికి అంకురార్పణ : నేడు జరుగుతున్న పుష్పయాగానికి రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం శ్రీవారి ఆలయంలో మూలవిరాట్ ఎదురుగా ఆచార్య రుత్విక్‌వరణం నిర్వహించారు. అర్చకులకు విధుల కేటాయింపునే రుత్విక్‌వరణం అంటారు. ఇందులో వైదిక కార్యక్రమాల నిర్వహణ కోసం ఒక్కొక్కరికి ఒక్కో బాధ్యతను అప్పగిస్తారు. సాక్షాత్తు శ్రీవారి ఆజ్ఞ మేరకు విధులు పొందినట్టు అర్చకులు భావిస్తారు.

జగన్ అండ్ కో అవినీతి, అక్రమాలపై వెబ్‌సిరీస్ తీస్తే అంతం ఉండదు

అమరావతి, నవంబరు 16 ::

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అండ్ కో అవినీతి, అక్రమాలపై వెబ్‌సిరీస్ తీస్తే దానికి అంతం ఉండదని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డితో పాటు ఆయన చుట్టూ ఉన్న వారి అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతోందని పేర్కొన్నారు. గతంలో తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని సూట్‌కేస్ కంపెనీలను ఆయన సృష్టించారని ధ్వజమె త్తారు. (సోమవారం) అమరావతి వేదికగా మీడి యాతో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడారు. గతంలో సీఎంవోలో కీలకంగా పనిచేసిన వ్యక్తుల వద్ద రూ.వందల కోట్ల ఆస్తులు ఎలా



వచ్చాయి..? అని ప్రశ్నించారు.వందల కోట్ల ఆస్తులు ఎక్కడివి..?..కేవలం రూ.2 లక్షల జీతం తీసుకునే వారికి భార్యలు, బంధువుల పేరున వందల కోట్ల ఆస్తులు ఎక్కడివి..? అని మంత్రి కొల్లు రవీంద్ర నిలదీశారు. టిఫిన్ బండి నడిపిన వ్యక్తికి రూ.వందల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో ప్రజలు గమనించాలని అన్నారు. మద్యం, మైనింగ్, భూముల దోపిడీ ద్వారా ప్రజాధనాన్ని విదేశాలకు జగన్ అండ్ కో తరలించారని ఆరోపించారు. దోచుకున్న సొమ్మును సౌతాఫ్రికా, ఫిలిప్పీన్స్, థాయి లాండ్, మలేషియా దేశాల్లో పెట్టుబడులుగా పెట్టారని మండిపడ్డారు. విదేశాలకు తరలించిన డబ్బును సాఫ్ట్‌వేర్ కంపెనీల పేరుతో మళ్లీ వెనక్కు తెచ్చుకుంటున్నారని ఆరోపించారు.ఎన్నికల్లో వైసీపీకి అభ్యర్థులు కూడా దొరకడం లేదు..'జే బ్రాండ్స్' మద్యంతో 30 వేల మంది ఆడబిడ్డల తాళిబొట్లును తెంపారని మంత్రి దుయ్యబట్టారు. నాసిరకం మద్యం వల్ల కిడ్నీ, లివర్ వ్యాధులతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు. సొంత తల్లిని, చెల్లిని జగన్ ఇంట్లోంచి పంపేశారని ఆగ్రహించారు. గతంలో ఓబులాపురం గనుల విషయంలో తాము చెప్పినట్లుగానే నేడు జడ్జిమెంట్ వచ్చిందని ప్రస్తావించారు. ప్రజల ఆగ్రహం వల్లే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి అభ్యర్థులు కూడా దొరకడం లేదని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు.

"మందుల ధరలు తగ్గించాలి" - పీఎం మోదీకి లింగంనేని రమేశ్ లేఖ

అమరావతి, నవంబరు 16 ::



మందుల ధరలను నియంత్రించేందుకు ఒక జాతీయ విధానాన్ని రూపొందించాలని కోరుతూ జనసేన రాజ్యసభ సభ్యుడు లింగంనేని రమేశ్? ప్రధానమంత్రి మోదీకి లేఖ రాశారు. క్యాన్సర్ మందులపై వ్యాపార మార్జిన్‌లను తగ్గించినందు కు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, మధుమేహం, గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధుల మందుల ధరలను కూడా సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అభ్యర్థించారు.అత్యవసర, ప్రాణరక్షక మందుల వ్యాపార మార్జిన్‌లపై శాస్త్రీయ, పారదర్శకమైన పరిమితులను విధించాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో మరిన్ని 'జన్ ఔషధి' (సరసమైన మందుల) కేంద్రాలను ఏర్పాటు చేయాలని కూడా ఎంపీ రమేశ్? పిలుపునిచ్చారు. తన లేఖలో, 'ఆయుష్మాన్ భారత్' పథకాన్ని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు నడుపుతున్న ఆరోగ్య బీమా కార్యక్రమాలతో అనుసంధానించాలని ఆయన అభ్యర్థించారు. మలేరియా, ఇతర అంటువ్యాధుల బారిన తరచుగా పడే గిరిజన ప్రాంతాలలో వైద్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలని ఆయన కోరారు.

SWAMIYE SARANAM AYYAPPA

ॐ

SABARIMALA

PILGRIMAGE PACKAGE

Faith / Devotion / Peace

"A journey of faith to the abode of Lord Ayyappa"



HYD → KOCHI → HYD PACKAGE



- Flight (HYD → KOCHI → HYD)
- Hotel Stay (As per package)
- Local Transfers
- GuruvayoorTemple Visit

KOCHI DARSHANAM (WITH SABARIMALA)

HYD → TRIVENDRAM → HYD PACKAGE



- Flight (HYD → TRIVENDRAM → HYD)
- Hotel Stay (As per package)
- Local Transfers
- Padmanaba swamy Temple Visit

TRIVENDRAM DARSHANAM (WITH SABARIMALA)

HYD → MADURAI → HYD PACKAGE



- Flight (HYD → MADURAI → HYD)
- Hotel Stay (As per package)
- Local Transfers
- Meenakshi ammanTemple Visit

MADURAI DARSHANAM (WITH SABARIMALA)

Comfortable Travel | Best Hotels | Safe Transport | Experienced Team | Hassle-Free Bookings | Spiritual Journey

Plan A Trip Travels Services

St No : 8 , Habsiguda, HYD +91 99667 76080

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com